APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

### రష్యా సహకారంతో దేశంలోనే విమాన తయారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత్‌లో విమాన తయారీ దిశగా రష్యాతో చర్చలను విస్తృతం చేసినట్లు పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. రష్యా ప్రతినిధి బృందంతో భేటీ అనంతరం గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. "దేశంలో విమాన తయారీపై రష్యాతో ప్రభుత్వరంగ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకోవడం తెలిసిందే. టర్బోప్రాప్ ఐఎల్-114, సుఖోయ్ సూపర్‌జెట్ -100 విమానాలు. భారత్‌లో ప్రాంతీయ అనుసంధానత పథకానికి చక్కగా సరిపోతాయి. ఎన్నో ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు కానున్నాయి. వాటిని అనుసంధానించడం ఎంతో ముఖ్యం. సాధ్యమైనంత త్వరగా దేశంలోనే ఈ విమానాలను తయారు చేయడంపై దృష్టి సారించాం"అని ప్రకటించారు.

### రూ.15 వేల కోట్లు కట్టేసినా మాల్యాపై కేసు ఆగదు

వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక వ్యాఖ్యలు చేసింది. బ్యాంకుల బకాయిల్లో భారీ మొత్తాన్ని రికవరీ చేసినంత మాత్రాన విజయ్ మాల్యాపై కొనసాగుతున్న ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (విచారణలు, క్రిమినల్ ప్రాసిక్యూషన్ ముగిసిపోవని బాంబే హైకోర్టుకు తెలిపింది. మాల్యా ఆస్తుల నుంచి బ్యాంకుల కన్సార్టియం దాదాపు రూ.15,000 కోట్ల మేర రికవరీ చేసిందని ఆయన తరఫు న్యాయవాది గతంలో కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈడీ జప్తు చేసిన ఆస్తుల ద్వారా బ్యాంకులకు భారీ మొత్తంలో డబ్బు తిరిగి వచ్చిందని తెలిపారు. అసలు బకాయిల సమస్య దాదాపు పరిష్కారమైనందున, తనపై కొనసాగుతున్న కొన్ని న్యాయపరమైన చర్యలను ముగించాలని కోర్టును మాల్యా కోరుతున్నారు. అయితే ఈ రికవరీ అంశం సివిల్ బకాయిలకు సంబంధించినదని, మనీలాండరింగ్‌కు సంబంధించిన క్రిమినల్ కేసులు మాత్రం ప్రత్యేకమైనవని ఈడీ తన సమాధానంలో స్పష్టం చేసింది. విజయ్ మాల్యా 2016లో భారత్‌ను విడిచి బ్రిటన్‌కు వెళ్లిపోయారు. 2019లో ఆయనను 'ఫ్యుజిటివ్ ఎకనామిక్ అఫెండర్‌'గా ప్రకటించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన బ్యాంకు రుణాల వ్యవహారంలో ఆయనపై మనీలాండరింగ్, ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులు కొనసాగుతున్నాయి. మాల్యా ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్నారు. తనపై నమోదైన కేసుల విషయంలో న్యాయపోరాటం చేస్తున్నారు.

సంపుటి : 1 | సంచిక : 114 | సెప్టెంబర్ 12 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

# సీట్ల సర్దుబాటు ...15న కూటమి పార్టీల మీట్ ?

ఏపీలో స్థానిక సంస్థల వేడి రాజుకుంది. అయితే సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. అలా కూటమిలోని మూడు పార్టీల్లో ఔత్సాహికులు తమ అభిలాషను వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎవరూ బయటకు చెప్పలేకపోతున్నారు. దానికి కూడా కూటమిగా ఉండడం. ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమి పార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం ఉన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు. ఐక్యంగా పోటీ చేయడానికే కూటమి పార్టీల సూత్రప్రాయంగా నిర్ణయించాయి. దాంతో సర్దుబాటు కోసం సీట్ల విభజన విషయంలో చర్చ కోసం మూడు పార్టీల అధినాయకత్వాలు కలిసి చర్చించడానికి సిద్ధపడుతున్నాయి. ఇక కూటమి పార్టీల్లో ముఖ్యమైన మిత్ర పక్షం జనసేన. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతి వైద్యం కోసం కేరళ వెళ్ళిన సంగతి విధితమే. ఆయన ఇపుడు అక్కడే ఉన్నారు. ఆయన ఎపుడు వస్తారు అంటే ఎవరికి వారికి ఊహాగానాలు ఉన్నాయి. అయితే తాజాగా జనసేన పార్టీ సామావేశంలో ఆ పార్టీ సీనియర్ నేత మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ నెల 15న పవన్ వస్తారు అని చెప్పడం జరిగింది. ఆయన పార్టీ ఆఫీసుకి వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల మీద సమీక్షలు నిర్వహిస్తారు అని చెప్పారు. పవన్ బీ ఫారాలు ఇస్తారని ఆయన సంతకం చేసిన బీ ఫారాలు ఉన్న వారే అభ్యర్థులుగా ఉంటారని ఈ లోగా ఎవరు పోటీ చేస్తామని ప్రకటించుకున్నా అది తొందరపాటు వ్యక్తిగతం అవుతుందని అంటున్నారు. దాంతో పవన్ వచ్చాక కూటమి నేతల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో చర్చలు జరుగుతాయని అంటున్నారు. మరో వైపు చూస్తే బీజేపీ కూడా సీట్ల సర్దుబాటు విషయంలో ఫోకస్ పెట్టింది అని అంటున్నారు. ఆ పార్టీ కూడా కూటమిలో పొత్తులో ఉంటే గణనీయంగా సీట్లు గెలుచుకోవచ్చు అని భావిస్తోంది. ఈసారి ఆ పార్టీ నుంచి కూడా అనేక మంది పోటీకి తయారుగా ఉన్నారు. విశాఖ, రాజమండ్రి మేయర్ సీట్ల కోసం బీజేపీ పట్టుబడుతోంది. అలాగే జెడ్పీల విషయానికి వస్తే అల్లూరి జిల్లాతో పాటు గోదావరి జిల్లాలు కోస్తాలో కొన్ని జెడ్పీలు కోరుకుంటోంది అని అంటున్నారు. ఈ ప్రచారం ఇలా ఉండగానే స్థానిక ఎన్నికల విషయంలో ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్ స్పందించారు. స్థానిక ఎన్నికల్లో సీట్ల



పంపకాలపై క్లారిటీ రాలేదు అని ఆయన చెప్పడం విశేషం. రానున్న మూడు రోజుల్లో కూటమి పార్టీలు కూర్చుని చర్చిస్తామని చెప్పారు. అలాగే స్థానిక ఎన్నికల పోటీ విధివిధానాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఈసారి బీజేపీ నుంచి కూడా వంద శాతం స్ట్రైక్ రేట్ కోసం ప్రయత్నిస్తామని మాధవ్ చెప్పడం విశేషం. చవితి తరువాతనే : స్థానిక ఎన్నికలపై ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ స్పందన చూస్తే మరో మూడు రోజులలో కూటమి పార్టీలు కలిసి కూర్చుని చర్చిస్తాయని క్లారిటీ అయితే వచ్చింది. వినాయకచవితి పండుగ దగ్గరలో ఉంది. అది అయిన తరువాత ఈ నెల 16న చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాధవ్ సీట్ల సర్దుబాటు గురించి కీలక చర్చలు జరుపుతారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

### కలెక్టర్లకు మంత్రి లోకేశ్ ఆదేశం..



అమరావతి: పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల భవనాలు పటిష్టంగా ఉండటంతోపాటు, నూతన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను వివిధ పరిశ్రమలతో అనుసంధానిస్తూ, వాటికి అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు 'నైపుణ్యం' వెబ్ పోర్టల్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలతోపాటు అవసరమైన స్కిల్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, యువత మధ్య సమన్వయం పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు, ఏపీలో అక్షరాస్యత పెంపుతోపాటు డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీపైనా విద్యాశాఖ దృష్టి సారించిందని లోకేశ్ తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వీయ రక్షణ చర్యలపైనా పాఠశాలల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. కరిక్యులమ్ మార్పుపై ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థుల్లో భవిష్యత్ నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానంలో అవసరమైన మార్పులు చేపడుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

## మోదీ - పుతిన్ ద్వైపాక్షిక సమావేశం ప్రారంభం



బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాజాగా సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగంలో సహకారం తదితర అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చించనున్నారు. గతేడాది డిసెంబర్‌లో భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడు ప్రధాని మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఇక రష్యాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు తాజా సమావేశానికి హాజరయ్యారు.

## ఇప్పుడేం చేద్దాం.. కేడర్ తో బొత్స సమాలోచనలు!



మేనల్లుడు, విజయనగరం జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఇచ్చిన షాక్ నుంచి కోలుకోవడానికి సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రయత్నాలు ప్రారంభించారు. రెండు రోజుల క్రితం జడ్పీచైర్మన్ చిన్న శ్రీను వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఎవరూ ఊహించిన ఈ ఆకస్మిక పరిణామంతో సీనియర్ నేత బొత్స ఉలిక్కిపడ్డారు. మంగళవారం చిన్న శ్రీను కండువా మార్చేస్తే బుధవారం తన కొడుకు, కూతురిని సొంత నియోజకవర్గానికి పంపిన బొత్స, గురువారం స్వయంగా గరివిడిలో తన క్యాంపు కార్యాలయానికి వెళ్లి కేడర్ తో సమావేశమయ్యారు. గత పాతికేళ్లుగా తన వెంట నడిచిన మేనల్లుడు చిన్నశ్రీను సొంత దారి చూసుకోవడం రాజకీయంగా తనకు నష్టమని భావించిన బొత్స, నష్టనివారణ చర్యలకు వెనువెంటనే రంగంలోకి దిగడం చర్చనీయాంశం అవుతోంది. నియోజకవర్గంలో ప్రతి నేతతో పరిచయం ఉన్న చిన్నశ్రీను చేరికలను ప్రోత్సహిస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉందన్న ఆలోచనతో బొత్స తన అనుచరులు, సన్నిహితులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారని అంటున్నారు. బుధవారం కాకినాడలో ఉండటంతో నియోజకవర్గ నేతలను కలుసుకోలేకపోయిన ఆయన కూతురు, కొడుకుని ఆగమేఘాలపై పంపారు. మరోవైపు జిల్లాస్థాయి నేతలతో బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఇక గురువారం కూడా తన సొంత నియోజకవర్గానికి వచ్చిన బొత్స తనతో ఉండేదెవరు? చిన్నశ్రీనుతో వెళ్లేది ఎవరు? అన్న విషయంపై ఆరా తీశారు. అయితే బొత్స అనుచరులు అయినప్పటికీ చిన్నశ్రీనుతో సాహచర్యం చేసి ఆ ఇంటి రాజకీయాన్ని అవపోసన పట్టిన నేతలు ఎవరూ నోరు విప్పలేదని పరిశీలకులు చెబుతున్నారు. మీతో ఉంటామని ఒకరిద్దరు బొత్సకు మాటిచ్చినా, ఎక్కువ మంది మనసులో వేరే ఆలోచనలు ఉన్నాయన్న ప్రచారంతో బొత్స తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు చెబుతున్నారు. ఈ విషయమై బొత్స కుమార్తె అనూష కూడా కార్యకర్తలకు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారని చెబుతున్నారు. చిన్నశ్రీను పార్టీ మారిన తర్వాత సోషల్ మీడియా వేదికగా ఎక్కువ మంది తమ కుటుంబం కూడా వైసీపీని వీడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారని అనూష వ్యాఖ్యానించారు. కార్యకర్తలు ఎవరూ అటువంటి అనుమానం పెట్టుకోవద్దని తమ కుటుంబం ఎప్పటికీ వైసీపీలోనే ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు చిన్నశ్రీను నిష్క్రమణపై బొత్స అనుచరుల్లో విస్తృత చర్చ జరుగుతోంది. సత్తిబాబు అనుచరులు అయినప్పటికీ ఎక్కువగా చిన్నశ్రీనుతో సాన్నిహిత్యం ఉన్న నేతలు ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలనే అంశంపై తర్జనభర్జనకు గురవుతున్నారని చెబుతున్నారు. బొత్స ఏ పార్టీలో ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా జిల్లావరకు అన్ని వ్యవహారాలను చిన్నశ్రీను మాత్రమే చూసుకునేవారని చెబుతున్నారు. దీంతో జిల్లాలో 99.9 శాతం మంది కార్యకర్తలకు బొత్స కంటే ఎక్కువగా చిన్నశ్రీనుతోనే అనుబంధం పెరిగిపోయిందని అంటున్నారు. దీంతో ఆయన రమ్మని పిలిస్తే ఏం జవాబు చెప్పాలి అనే విషయమై గుసగుసలాడుకుంటున్నారని చెబుతున్నారు. బొత్స కూడా ఇన్నాళ్లు తన అల్లుడికి అప్పగించిన బాధ్యతలతో కేడర్ తో దూరమయ్యాయని ఇక తానే చీపురుపల్లిలో అందుబాటులో ఉంటానని చెబుతూ తన అనుచరుల సంశయాన్ని తీరుస్తున్నారని చెబుతున్నారు. మొత్తానికి చిన్నశ్రీను రాజీనామాతో రాజకీయంగా కంటే బొత్స అనుచరులలో ఎక్కువ మందికి భావోద్వేగాల సమస్యగా మారిందని అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్‌లో కీలక మార్పులు!



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా పార్టీలో కీలక మార్పులు చేపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఏఐసీసీలో కార్యదర్శులుగా నియమించేందుకు రాహుల్ పలువురు నేతలను ఇంటర్వ్యూ చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి చైర్మన్‌గా ప్రియాంకా వాద్రాను నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్‌లో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ ఎన్నికల తర్వాత పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పదవీ విరమణ చేస్తారని సమాచారం. ఆయన స్థానంలో సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను అధ్యక్షుడిగా నియమించవచ్చునని భావిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ స్టడీ టూర్‌కు విదేశాలకు వెళ్లాలని కోరుకుంటున్నందువల్ల ఆమె స్థానంలో మరొకరిని నియమించే అవకాశాలున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శులను, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జులను త్వరలో నియమిస్తారని, అదే సమయంలో ప్రస్తుత ఇన్‌చార్జులను పలువురిని తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. అక్టోబరు ఆఖరుకు వివిధ రాష్ట్రాల్లో జిల్లాల అధ్యక్షుల నియామకం పూర్తవుతుందని కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ప్రకటించారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో 'బ్రిక్స్' అసలు ఏం చేయగలదు?



రష్యా--ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న వేళ.. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒకే వేదికపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధం కూడా కీలక చర్చగా మారే అవకాశం ఉంది. భారత విదేశాంగ శాఖ కూడా రష్యా--ఉక్రెయిన్ వివాదం ద్వైపాక్షిక చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అంశాల్లో ఒకటిగా ఉంటుందని స్పష్టం చేసింది. పుతిన్ ముందు భారత్ మరోసారి శాంతి సందేశం ఇటీవల కిర్గిజ్‌స్థాన్‌లో పుతిన్‌తో సమావేశమైన మోదీ.. అంతులేని యుద్ధం నుంచి యుద్ధానికి ముగింపు దిశగా ప్రపంచం కదలాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సమస్యలకు యుద్ధభూమిలో పరిష్కారం లభించదని, చర్చలు, దౌత్యం ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని భారత్ చెబుతోంది. రష్యాతో భారత్‌కు బలమైన వ్యూహాత్మక సంబంధాలు ఉన్నాయి. అదే సమయంలో ఉక్రెయిన్‌తోనూ భారత్ దౌత్య సంబంధాలను కొనసాగిస్తోంది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఉక్రెయిన్, పోలాండ్‌లో పర్యటించడం కూడా భారత్ శాంతి ప్రయత్నాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలనే ఆసక్తిని సూచిస్తోంది. బ్రిక్స్ యుద్ధాన్ని ఆపగలదా? ఇక్కడ అసలు ప్రశ్న ఇదే. బ్రిక్స్ సభ్య దేశాలన్నీ రష్యా--ఉక్రెయిన్ యుద్ధంపై ఒకే వైఖరితో లేవు. రష్యాకు చైనా అత్యంత సన్నిహిత దేశం. భారత్ మాత్రం రష్యాతో సంబంధాలను కొనసాగిస్తూనే పాశ్చాత్య దేశాలు, ఉక్రెయిన్‌తోనూ సంబంధాలను సమతుల్యం చేస్తోంది. అందువల్ల బ్రిక్స్ ఒక్కసారిగా సంపూర్ణ శాంతి ఒప్పందాన్ని కుదిర్చే అవకాశం తక్కువ. అయితే చిన్న చిన్న ఒప్పందాలకు మాత్రం ఈ వేదిక ఉపయోగపడవచ్చు. యుద్ధ ఖైదీల మార్పిడి, పౌర మౌలిక సదుపాయాలపై దాడులు తగ్గించడం, ఆహార సరఫరాలకు భద్రత కల్పించడం, మానవతా సహాయం, పరిమిత కాల్పుల విరమణ వంటి అంశాలపై సభ్య దేశాలు ఒక కనీస అంగీకారానికి రావచ్చు. భారతదేశం ఇలాంటి ఆచరణాత్మక శాంతి ప్రయత్నాలకు తోడ్పడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ--పుతిన్, మోదీ--జిన్‌పింగ్ భేటీలు కీలకం ఈ సమావేశాల్లో మోదీ--పుతిన్ చర్చలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం భారత్ తన అభిప్రాయాన్ని రష్యా అధ్యక్షుడి ముందు మరోసారి బలంగా ఉంచే అవకాశం ఉంది. అదే సమయంలో జిన్‌పింగ్‌తో మోదీ చర్చలు కూడా కీలకమే. రష్యాపై చైనాకు ఉన్న ప్రభావాన్ని శాంతి ప్రయత్నాలకు ఉపయోగించగలమా అన్నది ఆసక్తికరంగా మారింది. పుతిన్‌తో పాటు జిన్‌పింగ్‌తోనూ మోదీ భేటీలు జరగనున్నట్లు సమాచారం. భారత్‌కు మధ్యవర్తిత్వ అవకాశం ఉందా? భారత్‌ను అధికారిక మధ్యవర్తిగా రష్యా, ఉక్రెయిన్ అంగీకరిస్తాయా అనేది ఇప్పుడే చెప్పలేం. అయితే ఇరు దేశాలతోనూ మాట్లాడగల సామర్థ్యం భారత్‌కు ఉంది. ఇదే ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు ఉన్న ప్రధాన బలం. అమెరికా ఆధ్వర్యంలోని శాంతి చర్చలు ఒక మార్గంలో కొనసాగుతున్న సమయంలో.. బ్రిక్స్ మరో దౌత్య మార్గాన్ని తెరవగలిగితే భారత్ పాత్ర మరింత పెరుగుతుంది. ముఖ్యంగా పెద్ద శాంతి ఒప్పందం కంటే ముందుగా చిన్న చిన్న మానవతా ఒప్పందాలు సాధించడంలో భారత్ కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. అసలు పరీక్ష ఇదే! అందుకే ఈ బ్రిక్స్ సమావేశాన్ని కేవలం ఆర్థిక, వాణిజ్య అంశాల సమావేశంగా చూడటం కంటే.. ప్రపంచ శాంతికి ఈ కూటమి ఎంతవరకు ఉపయోగపడగలదో పరీక్షించే వేదికగా చూడాల్సి ఉంటుంది. రష్యా--ఉక్రెయిన్ యుద్ధాన్ని బ్రిక్స్ ఒక్కసారిగా ఆపలేకపోవచ్చు. కానీ శాంతి చర్చలకు కొత్త మార్గాన్ని సృష్టించగలదు. అందులో భారత్ ఇరు పక్షాలతోనూ మాట్లాడగల దేశంగా ముందుకు వస్తే.. మధ్యవర్తిత్వం కాకపోయినా, శాంతి ప్రక్రియను ముందుకు నడిపించే కీలక వారధిగా మారే అవకాశం మాత్రం ఉంది.

## పోతే పోనీ...వైసీపీ నిబ్బరానికి జోహారు !



మహా కవి శ్రీశ్రీ రాసిన ఒక కవితలోని కొన్ని పక్తులు వైసీపీని చూస్తే గుర్తుకు వస్తే ఆశ్చర్యం లేదనే అంటారు. పోనీ, పోనీ, పోతే పోనీ సతుల్ సుతుల్ హితుల్ పోనీపోతే పోనీ రానీ రానీ వస్తే రానీ కష్టాల్, నష్టాల్ కోపాల్ తాపాల్ శాపాల్ రానీ అని మహా కవి రాశారు. ఈ కవిత సారం ఏమిటి అంటే కష్టాలు నష్టాలు ఎన్ని అయినా ఎదురు కానీ వాటిని దాటి ముందుకు అడుగులు వేయమని చెప్పే చైతన్యవంతమైన గీతం. బహుశా ఈ గీతాసారం వైసీపీకి బాగా నచ్చి ఉంటుంది. వైసీపీ కూడా ఏ కష్టం ఎదురైనా ఏ నష్టం వచ్చి తలుపు తట్టినా కూడా చలించేది ఉండదని అంటారు. మహా కవి కవిత మాదిరిగా నిబ్బరంగా అలా ముందుకు సాగిపోతుంది. ఆ పార్టీ అదే తన మొత్తం ప్రస్థానంలో నేర్చుకుంది. అలాగే ఈ రోజుకీ ఉంది. వైసీపీ ఆవిర్భావం నుంచి ఎంతో మంది నాయకులు ఆ పార్టీలోకి వచ్చారు, వెళ్ళిపోయారు. ఎంతో మంది సెలబ్రిటీలు చేరారు, వేనక్కి జారారు, పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు, సొంత కుటుంబీకుల మాదిరిగా తరాలుగా ఉంటూ వచ్చిన వారు, ఇలా ఎంతో మంది వైసీపీకి బై బై చెప్పారు. దిగ్గజ నేతలు పోయినా వారి వల్ల ఆ జిల్లాలలో నష్టం వాటిల్లుతుందని తెల్సినా వైసీపీ తొణకలేదు, బెణకలేదు, ఉంటే ఉంచుకుంది, తనతో కలిసి నడవమంది, పోతే సరే అనుకుంది. ఇదే వైసీపీ పొలిటికల్ ఫిలాసఫీగా ఉంటూ వస్తోంది. ాశ్రీంశీ =ఋుఐ – జగన్ వర్సెస్ లోకేష్ ...పిక్చర్ మారుతోంది ! వైసీపీ తీరే సెపరేట్ అనేట్లుగా ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలు ఉంటాయని చర్చ కూడా సాగుతుంది. సాధారణంగా రాజకీయ పార్టీలు తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తాయి. వంద మంది ఉన్నా వారిని కాపాడుకుంటూ 101 కోసం వెంటాడుతాయి, వేటాడుతాయి. ఇక ఎవరైనా పార్టీలో అసంతృప్తితో ఉన్నారని తెలిస్తే వారికి బుజ్జగింపులు ఉంటాయి, రాయబారాలు ఉంటాయి, ఏదో ఒకటి చేసి తిరిగి విశ్వాసంలోకి తీసుకుంటాయి. నిజానికి కుటుంబంలోనూ అలాగే ఉంటుంది, మనస్పర్థలు అన్నవి సహజం. వాటిని చక్కదిద్దుకుంటూ పోతేనే అంతా కలిసి ఉంటారు, లేదు అనుకుంటే విడిపోతారు. అయితే వైసీపీ ఇలాంటి వాటికి దూరం అని చెబుతారు. ఎంతటి నాయకుడు వెళ్ళిపోయినా వైసీపీ పెద్దగా స్పందించదు అని అంటారు. వారికి ఇష్టం లేకపోతే కట్టి పడేసి ఉంచగలమా అన్నది వైసీపీ ఆలోచనగా చెబుతారు. ఇది కూడా కరెక్టే అనుకున్నా ప్రాథమికంగా చేయాల్సినవి ఉంటాయి కదా అనుకున్నా వైసీపీ వరకూ చూస్తే అలాంటి ట్రెడిషనల్ పాలిటిక్స్ ని నమ్మినట్లుగా కనిపించదు. వైసీపీ నేతలు ఎపుడూ చెప్పేది ఒక్కటే మాట. జగనే పార్టీ అని. ఆయనతోనే వైసీపీ అని. జగన్ ఒంటరిగా వచ్చి పార్టీ పెట్టి ఇంతటి పార్టీని చేశారు అని చెబుతారు. జగన్ లేకుంటే ఎవరూ లేరు, జగన్ కాకుంటే ఎవరూ వద్దు అని కూడా అంటారు. జగన్ ని చూసి జనాలు ఓటేస్తారు, ఆయన ఇమేజ్ తోనే పార్టీ గెలిచినా ఓడినా అని కూడా అంటారు. నిజానికి వైసీపీ అధినేతకు జనంలో ఇమేజ్ గ్లామర్ ఉన్నాయి, కానీ కేవలం నాయకుడితో మాత్రమే పార్టీ నడవదు కదా అన్న ప్రశ్నలు కూడా వస్తాయి, అయితే వీటికి లాజికల్ గా వైసీపీ చెప్పే సమాధానాలు ఏమీ ఉండవని అంటారు. తమ పార్టీకి జగనే సర్వస్వం అని నేతలు చెబుతారు. జగన్ అంటే జగమంత కుటుంబంగా నమ్ముతారు. బహుశా వైసీపీకి ఇదే అతి పెద్ద బలం, అదే బలహీనత కూడా. ఈ విధంగానే సాగుతూ ఒకసారి గెలిచింది. మళ్లీ గెలవాలని చూస్తోంది. సో వైసీపీ పొలిటికల్ ఫిలాసఫీ అయితే ఇదే. అందుకే ఎవరు వెళ్ళిపోయినా సరే మిగిలిన పార్టీల మాదిరిగా వైసీపీలో సమీక్షలు మీటింగులు అలెర్ట్ కావడాలూ వంటివి ఉండవని అంటారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతము



ఆత్రేయపురం (జీఎస్ బి వార్త) సెప్టెంబర్ 11 : కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ముదునూరి వెంకటరాజు , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాస చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం కుమారి, పెండ్యాల భవాని, నలాది నాగేశ్వరావు, నరేళ్ల నరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, ఎల్లమిల్లి చంద్రకుమారి, కొండపల్లి రామచంద్రరావు, సిస్ట కుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోశాల అప్పలనరస, మసకపల్లి త్రిమూర్తులు, ఎక్స్ అఫిసియో వాడపల్లి సుందర సేశావతారం పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు, భక్తజనులు ఈ వ్రతంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అధికారులు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# అడ్డతీగలలో ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం



అడ్డతీగల,(జిఎస్‌బి వార్త)సెప్టెంబర్11: అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరులను స్మరించుకుంటూ అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జెవి.సుబ్బారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ సంపదను, వన్యప్రాణులను సంరక్షిస్తూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించిన ఎందరో అటవీ అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. అమరవీరుల స్ఫూర్తితో అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నియమ నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది అటవీ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం నుంచి సీతపల్లి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అడ్డతీగల, వై.రామవరం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు జి.యోగేంద్రం ఎస్.బాబూరావు లు పాల్గొన్నారు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎం.అప్పన్నదొర, కె.వి.శిల్ప,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఎస్.బసవయ్య, ఎం.శ్రీనివాసదొర, ఎం.సత్యనారాయణ,వై.బాబూరావు, కె.అమ్మాజీ, ఎం.సునీత, కార్యాలయ సిబ్బంది,స్ట్రైకింగ్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత రాజకీయాల్లో చిరస్మరణీయుడు సీతారాం ఏచూరి

## ద్వితీయ వర్ధంతి నేపథ్యంలో రక్తదానం చేసిన సిపిఎం శ్రేణులు



కాకినాడ సిటీ సెప్టెంబర్ 11 జి ఎస్ బి వార్త : ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతకర్త , సిపిఎం అగ్రనేత, ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి (సెప్టెంబర్ 12 వ తేదీ) నేపథ్యంలో శుక్రవారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి, అంబేద్కర్ ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరరావు లు ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా దువ్వ శేష బాబ్జి, జి. ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ ఆధునిక భారత రాజకీయాల్లో ఏచూరి చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఉన్నత కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యాభ్యాసం చేసి సామాన్య కష్టజీవుల కోసం జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి ఏచూరి అని పేర్కొన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రసిద్ధికెక్కారని తెలిపారు. లౌకికవాదమే భారత సమాజ ఐక్యతకు కీలకమని, దేశంలో ఉన్న విభిన్నతే భారతీయతకు నిదర్శనమని ఏచూరి ఎలుగెత్తి చాటారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్ళాలని పిలుపు ఇచ్చారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ సీతారాం ఏచూరి కి కాకినాడతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. గాంధీభవన్ లో నిర్మించిన లైబ్రరీ కి తోడ్పాటు అందించడంలో, పార్లమెంట్ కల్చరల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా నగరంలో తోలుబొమ్మలాట కళాకారులను ప్రోత్సహించి ఉత్సవాలు నిర్వహించడంలో ఏచూరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. సుందరయ్య భవన్ ని కూడా ఆయనే ప్రారంభించారన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ కష్టజీవుల కోసం, కార్మిక రాజ్యం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఏచూరి చిరస్మరణీయుడని కొనియాడారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నుండి కామ్రేడ్ సీతారాం ఏచూరి వరకు వర్గ, ప్రజా పోరాటాల నిర్మాణంతో పాటు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, బాధల్లో ఉన్నప్పుడు సిపిఎం శ్రేణులు సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర్ కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలకా వెంకటరమణ , నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్. వేణు, కె.నాగజ్యోతి, సామర్లకోట పట్టణ కన్వీనర్ బాలం శ్రీనివాస్ లతోపాటు సిహెచ్. రాజ్ కుమార్, కె. వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, కె. తులసి దాస్ , దడాల ఆదర్శ కార్తీక్, ఎం. నాగలక్ష్మి , సిహెచ్. అమృత, జి. అరుణ్, త్రినాథరావు , పలివెల సూర్య తదితరులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కె.ఎస్. శ్రీనివాస్ , నగర కమిటీ సభ్యుడు కె.సత్తిరాజు తో పాటు పిల్లి రామారావు, పి. కామరాజు, తాళ్ళూరి రాజు , పి. సత్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





జగ్గంపేట మండలం స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జగ్గంపేట మండల స్థాయి ప్రవేట్ స్కూలు భాగంలో జూనియర్స్ విభాగమునకు జె .కొత్తూరు హ్యాపీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు వీరికి మండల విద్యాధికారి స్వామి మెమొంటో మరియు సర్టిఫికెట్లను అందజేశారు వారికి హ్యాపీ చిల్డ్రన్స్ స్కూల్ కస్పాండెంట్ నకిరెడ్డి నాగేశ్వర రావు అభినందనలు తెలియజేశారు.

# నియోజకవర్గానికి తాగునీటి సరఫరా కోసం భారీగా రూ. 473.44 కోట్లు..




కోరుకొండ సెప్టెంబర్ 11 (జి ఎస్ బి వార్త) : రాజానగరం నియోజకవర్గ ప్రజలకు సురక్షితమైన గోదావరి జలాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం రాజానగరం నియోజకవర్గం పై ఉపముఖ్యమంత్రి శ్రీ కొణేదల పవన్ కల్యాణ్ గారి ప్రత్యేక కృషి ఫలించిందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. రూ. 215 కోట్లతో భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ (Water Grid Project) గోదావరి జలాలతో సమర్ధవంతంగా మంచినీటి సరఫరా. సీతానగరం, రాజానగరం, కోరుకొండ మండలాల్లోని 90 ఆవాసాలకు తాగునీరు లభ్యం. రూ. 64.44 కోట్లతో జల్ జీవన్ మిషన్ (జీజీవీ) పనులు 3 మండలాల్లో మొత్తం 34 అభివృద్ధి పనులు మంజూరు: రాజానగరం మండలం: 9 పనులు -- 6.65 కోట్లు (665.64 లక్షలు)కోరుకొండ మండలం: 16 పనులు -- 51.94 కోట్లు 5,194.46 లక్షలు) సీతానగరం మండలం: 9 పనులు -- 5.84 కోట్లు (584.46 లక్షలు) రూ. 194 కోట్లతో ఎంవీఎస్ ) ప్రాజెక్టు ధవళేశ్వరం రిజర్వాయర్ ఆధారంగా కడియం మరియు రాజానగరం పరిసర గ్రామాలకు తాగునీరు. పంచాయతీ రాజ్ – గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా నిర్మాణ పనులకు పరిపాలనా ఆమోదం విడుదల.సీతానగరం, రాజానగరం ,కోరుకొండ మండలాల్లో 90 ఆవాసాల్లో పూర్తి స్థాయిలో గోదావరి జలాలు నియోజకవర్గం అంతా సురక్షితమైన, రక్షిత మంచినీటి సరఫరా వ్యవస్థ నియోజకవర్గంలో శాశ్వతంగా మంచినీటి సమస్య తీరనున్నది.

# గరగలం పాలెం రోడ్డును నిర్మించండి..



కోరుకొండ సెప్టెంబర్ 11 (జిఎస్ బి వార్త) కోరుకొండ మండలం బొల్లొద్దు పాలెం శివారు గరగలం పాలెం రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని విద్యార్థులు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని బొల్లెద్దు పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిని కోరారు. శుక్రవారం బూరుగుపూడి టిడిపి కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని కలిసి తమ యొక్క సమస్యను వివరించారు. గరగలం పాలెం పైన ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు పోలవరం నిర్వాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వారు తెలిపారు. మండలంలో మారుమూల గ్రామంలో ఉన్నటువంటి గరగల పాలెం రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. ఏ అవసరం వచ్చినా మండల కేంద్రం కోరుకొండకు రావలసి ఉందని వారు తెలిపారు. ఆర్టీసీ బస్సు రోడ్డు శిథిలావస్థ ఉన్నందున రావడంలేదని వారు బొడ్డుకు వివరించారు. రోడ్డు లేక గరగలం పాలెం అచ్చయ్య పాలెం, ఉప్పయ్యపాలెం, శరభవరం ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నా రని వారు పేర్కొన్నారు .తమ గ్రామానికి రోడ్డును నిర్మించేందుకు సహకరించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో పుప్పాల తమ్ముడు తాత, పుప్పాల వెంకటరత్నం, జోషుల భగవాన్ శర్మ,పుప్పాల పుప్పాల అర్జున్, నడిగట్ల శ్రీను, తమ్మంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా "ప్రత్యంగిరా హోమం"



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ -11. కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై శుక్రవారం అమావాస్య పురస్కరించుకుని, రత్నగిరి క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మ ఆలయంలో ప్రత్యంగిరా హోమం ఘనంగా నిర్వహించారు.ప్రజలను దుష్ట శక్తులు,శత్రువుల భాధల నుండి రక్షించి,సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు, సర్వజనహితం కొరకు ఋత్విక బృందం ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు ఈ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించి ప్రత్యంగిరా దేవతలను ఆవాహనం చేసారు.వేద మంత్రోచ్చరణ నడుమ ప్రత్యంగిర హోమాన్ని ప్రారంభించారు.మండపారాధన, కళశస్థాపన, జపములు, తర్పణములు అనంతరం వేద మంత్రోఛ్చారణ,మంగళ వాయిద్యాల నడుమ పవిత్ర హోమ ద్రవ్యాలను షోడశోపచార పూజలు నిర్వహించి, హోమగుండంలో సమర్పించి,ప్రత్యంగిర హోమానికి పూర్ణాహుతి గావించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు మరియు వేద పండితులు,వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ భాస్కర్ ,ఆలయ అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి ఘనంగా నివాళులు



కాకినాడ సిటీ సెప్టెంబర్ 11 జి ఎస్ బి వార్త : చికాగో సర్వమత మహాసభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ నగరంలోని కుళాయి చెరువు వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు వి.ఎల్. గాంధీ కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సెప్టెంబర్ 11, 1893న చికాగోలో స్వామి వివేకానంద ప్రసంగించిన చారిత్రక దినాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సేవా సమితి ప్రాంగణంలో ప్రత్యేక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. చికాగో సభలో వివేకానందుడు "అమెరికా దేశ సోదర సోదరీమణులారా" అంటూ చేసిన ప్రారంభ ప్రసంగం ప్రపంచాన్ని అబ్బురపరిచిందని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాల్లో పుట్టిన నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, అన్ని ఆరాధనా మార్గాలు భగవంతుడినే చేరుతాయన్న సనాతన ధర్మ సారాంశాన్ని ఆయన చాటిచెప్పారని కొనియాడారు. మానవాళి శాంతి సామరస్యాలకు ఆ సందేశం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ఉపాధ్యక్షులు వక్కలంక రామకృష్ణ, కార్యదర్శి కె. సతీష్, జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు, ప్యాట్రన్ సభ్యులు విశ్వనాథం, కొప్పర్తి సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, హెచ్.ఎం. ఉమామహేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ పోటీలు



సామర్లకోట , సెప్టెంబర్ 11, జి ఎస్ బి వార్త : విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక ప్రతిభను గుర్తించి వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదం చేస్తాయని విద్యాశాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎం డి ఐ ఎం షరీఫ్, సామర్లకోట ఎంఈఓ లు నిమ్మకాయల లక్ష్మీ తులసి, పి పుల్లయ్య లు పేర్కొన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా సీనియర్స్, జూనియర్స్ విభాగాల మండల స్థాయి పోటీలు స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.డి.ఐ.ఎం. షరీఫ్ ఆవిష్కరించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 2వేలమంది విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఈ పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన 30 జట్లను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో విజేతల వివరాలు వెల్లడించారు. సీనియర్స్ -- ప్రభుత్వ విభాగం: ప్రథమ స్థానాన్ని బి.బి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ సాధించగా, ద్వితీయ స్థానాన్ని ప్రభుత్వ హైస్కూల్ సామర్లకోట, తృతీయ స్థానాన్ని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ సాధించాయి.

సీనియర్స్ -- ప్రైవేట్ విభాగం: ప్రతిభా విద్యానికేతన్ ప్రథమ స్థానం, లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ద్వితీయ స్థానం, సాయి గౌతమ్ స్కూల్ తృతీయ స్థానం సాధించాయి.

జూనియర్స్ -- ప్రభుత్వ విభాగం:

జెడ్పీహెచ్ఎస్ ఉండూరు ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ పి.బి. దేవం ద్వితీయ స్థానం, మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామాపురం తృతీయ స్థానం సాధించాయి.

జూనియర్స్ -- ప్రైవేట్ విభాగం: సాయి గౌతమ్ స్కూల్ ప్రథమ స్థానం, శ్రీ వివేకానంద స్కూల్ ద్వితీయ స్థానం, లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ తృతీయ స్థానం సాధించాయి. అనంతరం విజేతలకు ఎం ఈ వో లు నిమ్మకాయల లక్ష్మీ తులసి, పి పుల్లయ్య, పాఠశాల హెచ్ఎం భవాని తదితరులు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# 13న హిందీ దినోత్సవ వేడుకలు

యు కొత్తపల్లి సెప్టెంబర్ 11(జి ఎస్ బి వార్త ) : కొత్తపల్లి మండల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13న హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు హిందీ ఉపాధ్యాయులు గ్రంధి నూకరాజు తెలియజేశారు. వ్యాసరచన, వక్రత్వ పోటీలు డ్రాయింగ్, పద్య పఠనం,స్పెల్ బి లలో పోటీలు ఉంటాయని మండల స్థాయిలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని 6 7 8 తరగతి విద్యార్థులు జూనియర్స్ గాను,9 10 తరగతి విద్యార్థులు సీనియర్స్ గాను పరిగణించబడతారని సీనియర్స్ వ్యాసరచన పోటీలలో జల సంరక్షణపై జూనియర్స్ కు అప్ నా దేశ్,డ్రాయింగ్ కు సంబంధించి సీనియర్స్ కు నశాముక్త భారత్, జూనియర్స్ కు ఉదయపు వాతావరణం, ప్రకృతి వర్ణన పద్య పఠనానికి సంబంధించి జూనియర్స్ కు మాత్రమే స్వర,రాగ, లయబద్ధంగా ఎనిమిది లైన్లు చదవాలి. వకృత్వ పోటీలలో జూనియర్స్ ఇష్టమైన పండుగ, సీనియర్స్ విజ్ఞాన రంగంలో హిందీ పాత్ర, స్పెల్ బి లో సీనియర్స్ మాత్రమే 10నుండి 15 పదాలు మాస్టర్ చెప్పిన పదాలు చూడకుండా రాయాలని హిందీ ఉపాధ్యాయులు నూకరాజు తెలియజేశారు.

# రు.42 లక్షల ప్యాకేజితో ఆదిత్య నర్సింగ్ విద్యార్థినిలు

## జర్మన్ దేశంలో స్టాఫ్ నర్సులుగా



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఆదిత్య నర్సింగ్ కాలేజి శశికాంత్ నగర్ కాకినాడ, ఆంధ్రప్రదేశ్లో 2020-2024విద్యా సంవత్సరంలో బి.ఎ.స్సి నర్సింగ్ విద్యనభ్యసించిన కాకి నమిత, కొర్రా శ్రీ మాధురి అనే విద్యార్థినులు జర్మన్ లాంగ్వేజి లో శిక్షణ పొంది అర్హత సాధించి, జర్మన్ దేశంలో స్టాఫ్ నర్సులుగా సంవత్సరానికి 42 లక్షల ప్యాకేజి ఉద్యోగాలు పొందారు. ఆదిత్య విద్యాసంస్థల నాణ్యమైన విద్యాప్రమాణాలకు ఇది ఒక తార్కాణంగా విద్యార్థినుల యొక్క తల్లి దండ్రులు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లిమిల్లి శేషారెడ్డి, డైరెక్టరు డా. నల్లిమిల్లి సుగుణా రెడ్డి, ఆదిత్య నర్సింగ్ కాలేజి ప్రిన్సిపల్ ఎన్ సంధ్యారాణి తమ విద్యార్థినుల యొక్క ప్రతిభను ప్రశంసించి, వారిని అభినందించడం జరిగింది. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటంలో ఆదిత్య విద్యాసంస్థలు ముందుంటాయని, నాణ్యమైన విద్యాప్రమాణాలు, సదుపాయాలు తాము పాటిస్తామని అవి విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడతాయని, ఆదిత్య నర్సింగ్ కాలేజి ప్రిన్సిపల్ పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రశంసించారు.

# సోషల్ సర్వీస్ మురళి ఆధ్వర్యంలో ఘనంగా "రెడ్డి అప్పలనాయుడు" జన్మదిన వేడుకలు



ఏలూరు((జిఎస్ బి వార్త) : స్థానిక 12వ డివిజన్ దక్షిణపు వీధిలో జనసేన నాయకులు,సోషల్ సర్వీస్ మురళీకృష్ణ వారి ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,జనసేన ఏలూరు నియోజకవర్గం ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు వారి 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో కూనిశెట్టి మురళీకృష్ణ (సోషల్ సర్వీస్) వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పలు సేవ కార్యక్రమాలను చేపట్టారు.ఇందులో భాగంగా కులమతాలకు అతీతంగా నిరుపేదలకు 50 కుర్చీలు,2 కుట్టు మిషన్ల ను,50 మందికి నిత్యవసర కిరాణా సరుకులు,50 మందికి ఐదు కేజీలు చొప్పున సన్న బియ్యంను వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వారికి అందజేశారు.ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇంతా సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవాదళ్ బృందానికి అభినందనలు తెలిపారు.ఈ నేపథ్యంలోనే సామాజికవేత్త గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ సాటి మనిషికి సహాయ పడితే ప్రతి ఒక్కరు దేవుడితో కొలుస్తారని అన్నారు.మురళీకృష్ణ వారిని నేను మా కుటుంబ సభ్యులు ఆదర్శంగా తీసుకొని సేవా గుణం అల్లువర్చుకున్నామని ఇదే విధంగా ప్రతి ఒక్కరూ సోషల్ సర్వీస్ మురళి లాగా చిన్ననాటి నుండే సేవాగుణం అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంలో ఏలూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు,జనసైనికులు,మెగా అభిమానులు పాలు పంచుకొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూని శెట్టి మురళీకృష్ణ,బోండా రాము నాయుడు,ఎన్.ఆర్.ఫౌండేషన్జనసేన సేవాదల్ సభ్యులు కూనిశెట్టి అశ్విని వెంకట లక్ష్మి,కూనిశెట్టి .మంగ,కూనిశెట్టి పద్మావతి,కె.శ్రీదేవి,కూనిశెట్టి సురేష్ కుమార్,గొంతిన రామకృష్ణ,కె.శ్రీనివాస్ రావు,కె.రవితేజ,కె.రిషిధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## అండర్ 18 కోసం ప్రభాస్ వస్తాడా?



రాజకీయాల్లో ఎప్పుడూ బిజీగా ఉండే కేటీఆర్ అప్పుడప్పుడు యూట్యూబ్ ఇంటర్వ్యూలలో భలే ఎట్రాక్ట్ చేస్తుంటారు. లేటెస్ట్ గా ఆయన అండర్ 18 వరల్డ్ అనే యూట్యూబ్ ఛానెల్ పాడ్ కాస్ట్ కు గెస్ట్ గా వెళ్లారు. అక్కడంతా 18 ఏళ్ల లోపు స్కూల్ పిల్లలే ఉంటారు. వాళ్ళతో కేటీఆర్ సరదాగా ముచ్చటించారు. అదే సమయంలో ఈ పిల్లలు కేటీఆర్ తో ఒక ఫన్ గేమ్ ప్లాన్ చేశారు. కేటీఆర్ ఫోన్ తీసుకుని టాలీవుడ్ స్టార్ కు ప్రాంక్ కాల్ చేయాలని డిసైడ్ అయ్యారు. ఫస్ట్ న్యాచురల్ స్టార్ నానికి ట్రై చేశారు కానీ ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. వెంటనే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు కాల్ కలిపారు. ఆ కాల్ లో ప్రభాస్ మాట వినగానే పక్కన ఉన్న అమ్మాయి ఫోన్ అందుకొని "ఈ ఫోన్ రోడ్డు మీద దొరికింది.. నేను ఎవరితో మాట్లాడుతున్నాను" అని అనగానే ప్రభాస్ వెంటనే ఫోన్ కట్ చేశాడు. ఫస్ట్ టైమ్ నెట్ వర్క్ ఇష్యూ వల్ల కాల్ కనెక్ట్ కాలేదు. కాసేపటికి మళ్లీ ట్రై చేయగానే ప్రభాస్ లైన్ లోకి వచ్చాడు. వెంటనే కేటీఆర్ అసలు మేటర్ చెప్పారు. తను ఒక స్కూల్ పిల్లల పాడ్ కాస్ట్ లో ఉన్నానని, వాళ్ళు సరదాగా నీకు ప్రాంక్ చేయాలని నా ఫోన్ తీసుకున్నారని చెప్పారు. ఈ పిల్లలు చాలా కూల్ అని, వీళ్ళతో ఒక పాడ్ కాస్ట్ చేయాలని ప్రభాస్ ను కేటీఆర్ రిక్వెస్ట్ చేశారు. మేమే స్వయంగా వచ్చి సారీ కూడా చెప్తాము బ్రో అంటూ సరదాగా మాట్లాడారు. ఐతే ఈ వీడియోలో ప్రభాస్ వాయిస్ వినిపించలేదు కానీ, కేటీఆర్ మాటలను బట్టి డార్లింగ్ రియాక్షన్ ఏంటో ఈజీగా అర్థమైపోయింది. ప్రభాస్ కు ఇలాంటి ప్రాంక్ కాల్స్ అంతగా నచ్చవని, కానీ ఆయన చాలా మంచివాడు కాబట్టి సైలెంట్ గా కాల్ కట్ చేశాడని కేటీఆర్ ఆ పిల్లలతో అన్నారు. ప్రభాస్ మధ్య జరిగిన ఈ ప్రాంక్ కాల్ ఎపిసోడ్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. ఇక ప్రభాస్ ఇంటర్వ్యూలు ఇచ్చేది చాలా తక్కువ. కేటీఆర్ అయితే ఆ పిల్లల కోసం ఇంటర్వ్యూకి రావాలని కోరారు. ఈమధ్య అండర్ 18 వరల్డ్ పిల్లలు ప్రముఖ రాజకీయం నాయకులను ఎక్కువగా ఇంటర్వ్యూ చేస్తున్నారు. లోకేష్ , హరీష్ శంకర్ లతో కూడా చిట్ చాట్ చేశారు. ఇక ప్రభాస్ రిక్వెస్ట్ మేరకు వస్తారో లేదో చూడాలి. ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం హను రాఘవపూడి ఫౌజీ మీదే ఎక్కువ ఫోకస్ ఉంది. పీరియడ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు డిసెంబర్ 3న రిలీజ్ చేయనున్నారు. అయితే ఈమధ్య డేట్ మారొచ్చనే ప్రచారం కూడా మొదలైంది. మేకర్స్ నుంచి మాత్రం కొత్త డేట్ ఇంకా రాలేదు. మరోవైపు సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ షూటింగ్ కూడా జరుగుతోంది. స్పిరిట్ ను 2027 మార్చి 5న రిలీజ్ చేస్తామని టీమ్ ఇప్పటికే చెప్పింది. మధ్యలో వాయిదా రూమర్స్ వచ్చినా ఆ డేట్ లో మార్పు లేదని నిర్మాతలు కూడా క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ దగ్గర మరో రెండు పెద్ద సీక్వెల్స్ ఉన్నాయి. నాగ్ అశ్విన్ కల్కి 2 కోసం ఇప్పటికే పది రోజుల షూటింగ్ పూర్తిచేశాడు. ప్రభాస్ డేట్స్ దొరికిన తర్వాత పెద్ద షెడ్యూల్ ప్లాన్ చేస్తామని నాగ్ అశ్విన్ ఇటీవలే చెప్పాడు. మరోవైపు ప్రశాంత్ నీల్ సలార్ 2 ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలుపెట్టాడు.

## 'మోక్షు' గురించి అనిల్ రావిపూడి నోట ఆ మాట!



మాస్ మహారాజా రవితేజ నటించిన –ఇరుముడి–చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి గ్రాండ్ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా దర్శకుడు శివ నిర్వాణతో ఉన్న అనుబంధాన్ని.. అలాగే రవితేజ కుమార్తె మోక్షుతో తనకు ఉన్న ప్రత్యేకమైన బాండింగ్‌ను అనిల్ రావిపూడి గుర్తుచేసుకుంటూ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. ఈ వేదికలో దర్శకుడు శివ నిర్వాణ గురించి అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. తమ ఇద్దరి మధ్య ఒక మంచి సోదరభావం ఉందని చెప్పారు. సినిమా దర్శకుల జీవితం సక్సెస్- ఫెయిల్యూర్స్ మధ్య ఎంతో ఒత్తిడితో సాగుతుందని.. ఒక విజయం కోసం ఎంతో కష్టపడాల్సి ఉంటుందని అన్నారు. -ఇరుముడి- సినిమా విజయం కోసం శివ పడిన తపనను.. పెట్టిన ఎఫర్ట్స్‌ను తాను దగ్గరుండి చూశానని.. ఈ సక్సెస్‌కు పూర్తిగా అర్హుడని కొనియాడారు. అలాగే ఈ సినిమా సక్సెస్ జ్ఞాపకంగా శివ తన భార్యాపిల్లలతో కలిసి సినిమాలో చూపించిన గెటప్‌లో ఒక ఫోటో తీసుకుని ఇంట్లో పెట్టుకుంటే అది జీవితాంతం గుర్తుండిపోతుందని సూచించారు. ఒక భక్తిరస (డివోషనల్) అంశాన్ని థ్రిల్లర్ జోనర్‌కు జోడించి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కించిన విధానం అద్భుతంగా ఉందంటూ అనిల్ రావిపూడి అభినందించారు. ఈ సినిమా చూసిన తర్వాత తనకు కూడా బాగా నచ్చిందని.. భవిష్యత్తులో తాను కూడా ఇలాంటి ఒక వైవిధ్యమైన జోనర్‌ను ప్రయత్నించడానికి శివ నిర్వాణనే స్ఫూర్తి అని బహిరంగంగా ప్రకటించారు. సినిమాలోని ప్రతీ పాత్ర ప్రేక్షకుడికి గుర్తుండిపోయేలా తీర్చిదిద్దడంలో శివ సఫలమయ్యారని అనిల్ ప్రశంసించారు. అనంతరం మాస్ మహారాజ రవితేజ కుమార్తె మోక్షు (మోక్షద) గురించి అనిల్ రావిపూడి ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. తాను రవితేజతో –రాజా ది గ్రేట్– సినిమా తీస్తున్నప్పటి నుంచే మోక్షు– మహాధన్‌లు తనకు సొంత ఫ్యామిలీ మెంబర్స్‌లా మారిపోయారని తెలిపారు. తాను తీసే ప్రతి సినిమా విడుదలైన రోజే ఉదయాన్నే మోక్షు తనకు ఫోన్ చేసి –గురువుగారు కొట్టేశారు– అంటూ ఎంతో ఉత్సాహంగా శుభాకాంక్షలు చెబుతుందని గుర్తుచేసుకున్నారు. అలాగే రవితేజకి ఒక సాలిడ్ హిట్ పడిన రోజున తాను మోక్షుకి రివర్స్‌లో ఫోన్ చేసి –శిష్య కొట్టేసావ్– అని చెప్పాలని చాలా కాలంగా వేచి చూస్తున్నానని.. ఈ –ఇరుముడి– సక్సెస్ చూసి ఆమెకు అదే మాట ఫోన్ చేసి చెప్పానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమా కోసం మోక్షు కూడా చాలా కష్టపడిందని చెబుతూ.. సినిమాలో --ఏం జరిగినా వెళ్లి నాన్నకి చెప్పాలి-- అనే డైలాగ్ తరహాలోనే.. రానున్న రోజుల్లో మోక్షు నాన్నతోనే ఉంటూ రవితేజతో ఇలాంటి మరిన్ని బ్లాక్‌బస్టర్ విజయాలను అందిస్తూ ఉండాలని ఆకాంక్షించారు.




తరాల తరబడి నిలిచిపోయే భావోద్వేగ బ్లాక్‌బస్టర్ విజయాన్ని జరుపుకుంటున్న 'ఇరుముడి' బృందం




# 'ఎపిక్' మూవీ రివ్యూ

నటీనటులు: ఆనంద్ దేవరకొండ - వైష్ణవి చైతన్య - శివాజీ - వాసుకి - కళ్యాణ్ శంకర్ - శ్రీనివాస్ గవిరెడ్డి తదితరులు సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాయాగ్రహణం: అజీమ్ మహమ్మద్ నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ - సాయి సౌజన్య రచన - దర్శకత్వం: ఆదిత్య హాసన్ మూడేళ్ల ముందు 'బేబి'తో సంచలనం రేపిన జంట ఆనంద్ దేవరకొండ-వైష్ణవి చైతన్య. మళ్లీ ఈ ఇద్దరూ కలిసి నటించిన చిత్రం.. ఎపిక్. 'నైంటీస్ మిడిల్ క్లాస్' సిరీస్ తో గొప్ప పేరు సంపాదించిన ఆదిత్య హాసన్ తీసిన తొలి ఫీచర్ ఫిలిం ఇది. మంచి అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.

కథ: ఆదిత్య (ఆనంద్ దేవరకొండ) వనపర్తికి చెందిన కుర్రాడు. చదువులో వీక్ అయిన అతడికి సినిమా డైరెక్టర్ అవ్వాలన్నది కోరిక. కానీ తండ్రి అభీష్టం మేరకు తనకు ఇష్టం లేకపోయినా ఎంఎస్ చదవడం కోసం లండన్ వెళ్తాడు. కాలేజీలో చేరిన తొలి రోజు పరిచయం అయిన కడలి (వైష్ణవి చైతన్య)తో అతడికి స్నేహం కుదురుతుంది. అది కాస్తా లివ్ ఇన్ రిలేషన్షిప్ గా మారుతుంది. కానీ ఇక్కడున్నంత కాలం కలిసి ఉందామని.. తర్వాత ఎవరి దారులు వారివే అని ఇద్దరూ ముందే ఒక మాట అనుకుంటారు. ఇలా మొదలైన ప్రయాణం ఎక్కడిదాకా వెళ్లింది.. బంధం ముందుకు సాగేకొద్దీ వీరి మధ్య మొదలైన ఇబ్బందులేంటి.. చివరికి ఇద్దరూ కలిసే ఉన్నారా.. ముందు అనుకున్న మాటకు కట్టుబడి విడిపోయారా.. అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: 'ఎపిక్' సినిమా గురించి ఒక ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. సినిమాల్లో క్లైమాక్సును ప్లాన్ చేస్తాం కానీ, నిజ జీవితంలో ప్లాన్ చేయలేమని.. ప్రాక్టికల్ గా ఏం జరిగితే అది తీసుకుని ముందుకెళ్లిపోవడమే అని.. ఈ కథను కూడా దర్శకుడు ఆదిత్య హాసన్ అలాగే ముగించాడని.. సినిమాలో పాత్రలు- కాన్వర్జేషన్లు కూడా సినిమాటిగ్గా కాకుండా చాలా సహజంగా ఉంటాయని చెప్పుకొచ్చాడు. ఆయన చెప్పింది అక్షరాలా నిజమనే అనిపిస్తుంది సినిమా చూస్తుంటే. "కథ మరీ ఫ్లాట్ గా వెళ్తోందే.. కొంచెం డ్రామా అవసరమేమో.. కథను క్రేజీగా మారుద్దామా" అనిపించినా సరే.. "అలా వద్దు.. నిజ జీవితంలో ఇలా జరగదు కదా.. ఇలాంటి సందర్భం వస్తే రియల్ గా ఏం జరుగుతుందో అదే తెర మీద చూపిద్దాం.. వాస్తవంగా ఏం మాట్లాడుకుంటారో అలాగే మాట్లాడనిద్దాం" అని పనిగట్టుకుని ఆదిత్య హాసన్ ఈ స్క్రిప్టు రాశాడా అనిపిస్తుంది. ఒక అబ్బాయి- అమ్మాయి మధ్య పరిచయం నుంచి మొదలుపెట్టి బ్రేకప్ అయ్యే వరకు మూమెంట్స్ ను చాలా సహజంగా చూపించే ప్రయత్నం చేశాడతను. కానీ వాస్తవ జీవితాల్లో కొన్ని క్యూట్ మూమెంట్స్.. కొన్ని అందమైన కాన్వర్జేషన్లు ఉంటాయి కానీ.. నిజ జీవిత పరిణామాల్లో సినిమాకు అవసరమైనంత డ్రామా ఉండదు కదా? ముఖ్యంగా ఇద్దరు వ్యక్తులు ఒకరికి ఒకరు బాగా అలవాటైపోయాక వారి మధ్య స్వీట్ మూమెంట్స్ ఏముంటాయి? ప్రేమకథల్లో సహజంగా వచ్చే కాన్ఫ్లిక్ట్స్ ఏంటో కూడా అంచనా వేయడమూ పెద్ద కష్టం కాదు కదా. కానీ అవన్నీ తెర మీద చూపిస్తే డ్రామా రక్తి కడుతుందా? కట్టదు. 'ఎపిక్' సినిమాతో వచ్చిన సమస్య ఇదే. ప్రేమలో పడే వరకు అందంగా కనిపించే జీవితం.. అవతలి వ్యక్తితో అలవాటు పడిపోయాక సాధారణంగా మారిపోయినట్లు 'ఎపిక్' సినిమా కూడా ఒక దశ వరకు ఆహ్లాదకరంగా అనిపించి.. ఆ తర్వాత అసహనం కలిగిస్తుంది. చివరికి కొన్ని మూమెంట్స్ గుర్తున్నా.. సినిమాగా ఇది బలమైన ముద్రేమీ వేయదు. నిజ జీవితంలో ఎక్కువ మంది ఏదో ఒక దశలో ప్రేమలో పడేవాళ్లే కాబట్టి.. మిగతా జానర్లతో పోలిస్తే లవ్ స్టోరీల్లో ప్రేక్షకులు తమను తాము చూసుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా ఆ కథలకు బాగా రిలేటవుతారు. ముఖ్యంగా యువ ప్రేక్షకులైతే మరీనూ. అబ్బాయి-అమ్మాయి కలిసి ప్రయాణం మొదలుపెట్టినపుడు.. వారి మధ్య జరిగే క్యూట్ మూమెంట్స్ ప్రేక్షకులకు ముచ్చటగొలుపుతాయి. ఇద్దరూ దగ్గరవుతున్నపుడు ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. వారి మధ్య సమస్యలు తలెత్తితే ఇబ్బందిగా అనిపిస్తుంది. విడిపోతుంటే బాధ కలుగుతుంది. ఐతే ఈ ప్రతి అనుభూతినీ ప్రేక్షకులు లోతుగా ఫీలవ్వగలిగితే ఆ ప్రేమకథలు పండుతాయి. ఐతే 'ఎపిక్'లో ప్రేమజంట మధ్య వచ్చే క్యూట్ మూమెంట్స్.. ఆయా సమయాల్లో వారి మధ్య జరిగే కాన్వర్జేషన్ల వరకు భలేగా అనిపిస్తాయి. అబ్బాయి-అమ్మాయి కలిసిన తొలి రోజే ముద్దు పెట్టేసుకోవడం.. తర్వాత మంచం ఎక్కేయడం లాంటి సీన్లు చూసి అందరినీ ఈ గాటన కట్టేస్తారా? ఫారిన్లో చదువుకునే వాళ్లంతా ఇంతేనా అనే అభ్యంతరాలు వ్యక్తం అయితే కావచ్చు. కానీ ఇక్కడ దర్శకుడు టైటిల్ కిందే ఇది 'నా పాయింట్ ఆఫ్ వ్యూ' అని చెప్పుకున్నాడు కాబట్టి అందరినీ కలిపి జనరలైజ్ చేసేశాడని అనుకోవాల్సిన పని లేదు. ఆ సన్నివేశాలు.. సంబంధిత సంభాషణల మీద భిన్నాభిప్రాయాలుండొచ్చన్నది పక్కన పెడితే.. ప్రేమకథలో కాన్ఫ్లిక్ట్ రావడానికి ముందు వరకు ఆదిత్య-కడలి పాత్రల మధ్య సన్నివేశాలన్నీ చాలా వరకు అందంగా రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా ఇద్దరి మధ్య మూమెంట్స్ ను క్యాప్చర్ చేసిన విధానం.. వాళ్లు మాట్లాడుకునే తీరు గమ్మత్తుగా అనిపిస్తాయి. కాబట్టే 'ఎపిక్' ఫస్టాఫ్ ఒక జాలీ రైడ్ లాగా అనిపిస్తుంది. కానీ ఎక్కడైతే సంఘర్షణ మొదలవుతుందో.. అక్కడ్నుంచే 'ఎపిక్'తో సమస్య మొదలవుతుంది. ప్రేమకథలో సమస్యంటూ మొదలయ్యాక అది ప్రేక్షకులకు ఒకింత అసహనం కలిగించడం మామూలే. కానీ ఇందులో దాని మోతాదు మరీ ఎక్కువైపోయింది. ప్రేమలో పడ్డపుడు గాల్లో తేలినట్లుండే వాతావరణం.. మనుషులు ఒకరికొకరు అలవాటు పడిపోయి సాధారణంగా ప్రవర్తించడం మొదలుపెట్టాక ఎంత మామూలైపోతుందో సహజంగానే చూపించే ప్రయత్నం చేశాడు ఆదిత్య హాసన్. కానీ ఇక్కడ సన్నివేశాలు-సంభాషణలను మరీ సాధారణంగా సాగదీసినట్లు అనిపించడంతో అంతకుముందులా ఈ కాన్వర్జేషన్లు అలరించవు. కొన్ని సీన్లు కొంచెం సిల్లీగా.. సాగతీతగా అనిపిస్తాయి. అమ్మాయిల పీరియడ్స్.. మూడ్ స్వింగ్స్ లాంటి వాటి గురించి చర్చ ఇందుకు ఉదాహరణ. ఇలాంటివి తెరమీద చూపించకూడదు.. వీటి గురించి మాట్లాడకూడదు అని కాదు. కానీ మేం చాలా పరిణతితో వీటి గురించి చర్చిస్తున్నాం అని కాకుండా.. ఆర్గానిగ్గా- సింపుల్ గా డిస్కషన్ ఉంటే బాగుండేది. ప్రేమికుల మధ్య ఘర్షణ.. ఎడబాటు ప్రేక్షకులకు తియ్యటి బాధతో గుండె భారమవ్వాల్సింది పోయి.. తొందరగా ఏదో ఒకటి తేల్చకుండా ఈ వ్యవహారాన్ని ఎందుకింత లాగుతున్నారు.. తెర మీద అంత గొప్పగా ఏం జరిగిపోతోందని ఆ బీజీఎం అంతలా వాయించేస్తున్నారు అనే ఫీలింగ్ కలుగుతుందంటే 'ఎపిక్' చివరికి ఏ స్థితికి చేరుతుందో అర్థం చేసుకోవచ్చు. ఆఖర్లో ఎపిక్ 'ఫైనల్ సెమిస్టర్' అంటూ పార్ట్-2కు లీడ్ ఇస్తుంటే.. ఎవరైనా ఎగ్జైట్ అయ్యేవాళ్లు ఉన్నారంటే ఒకింత ఆశ్చర్యం కలుగుతుంది.

నటీనటులు: 'బేబి' లాంటి బలమైన ఇంపాక్ట్ వేసిన సినిమా తర్వాత.. అందులో కలిసి నటించిన లీడ్ పెయిర్ ఇంకో సినిమాలో భిన్న పాత్రలతో మెప్పించడం అంత తేలిక కాదు. ఐతే ఆనంద్ దేవరకొండ-వైష్ణవి చైతన్య 'బేబి' నీడ నుంచి బయటికొచ్చి ఆదిత్య-కడలి పాత్రల్లో చక్కగా ఒదిగిపోయారు. పెర్ఫామెన్స్ విషయంలో ఎక్కడా ముందు సినిమా ఛాయలు కనిపించకుండా ఇద్దరూ ఈ పాత్రలను పండించారు. చిన్న టౌన్ నుంచి వచ్చిన ఓ కుర్రాడు లండన్లో అడుగుపెడితే.. ఒక అమ్మాయితో సాంగత్యం ఏర్పడితే ఎలా మాట్లాడతాడో.. ఎలా ప్రవర్తిస్తాడో.. అచ్చుగుద్దినట్లు తన నటనలో చూపించాడు ఆనంద్. తన హావభావాలు చాలా సహజంగా అనిపిస్తాయి. ఆనంద్ కు భిన్నమైన మనస్తత్వం ఉన్న మోడర్న్ అమ్మాయి పాత్రలో వైష్ణవి కూడా చాలా కన్విన్సింగ్ గా నటించింది. తన ముందు చిత్రాలు అన్నింటి కంటే ఇందులో నటన పరంగా ఎంతో మార్పు - పరిణతి కనిపిస్తాయి. క్యారెక్టర్ కి తగ్గట్లు బోల్డుగానూ ఆమె కనిపించింది. హీరో తల్లిదండ్రులుగా శివాజీ - వాసుకి 'నైంటీస్ మిడిల్ క్లాస్'లో తమకు అలవాటైన పాత్రలను చక్కగా చేసుకుపోయారు. సహాయ పాత్రల్లో కళ్యాణ్ శంకర్.. శ్రీనివాస్ గవిరెడ్డి నవ్వించారు. ఇంతకు మించి సినిమాలో చెప్పుకోదగ్గ పాత్రలు లేవు. సాంకేతిక వర్గం: ఎపిక్ కోసం హేషమ్ అబ్దుల్ వాహబ్ మరీ వినాలనిపించే సాంగ్స్ ఏమి ఇవ్వలేదు కానీ.. సినిమాను నడిపించే పాటలు అందించాడు. సన్నివేశాలకు సూటయ్యే.. ఫీల్ పెంచే నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు అబ్దుల్. కొన్నిచోట్ల మాత్రం బీజీఎం లౌడ్ అనిపిస్తుంది. కెమెరామెన్ అజీమ్ మహమ్మద్ విజువల్స్ ఆహ్లాదభరితంగా అనిపిస్తాయి. యూకే బ్యాక్ డ్రాప్ కూడా సన్నివేశాలకు కొంత అందం తెచ్చింది. సితార వారి నిర్మాణ విలువలకు ఏమి ఢోకా లేదు. ఈ కథకు అవసరం అయిన మేర ఖర్చు పెట్టారు. ఇక ఆదిత్య హాసన్ రచయితగా.. దర్శకుడిగా తన మీద పెట్టుకున్న అంచనాలను కొంతమేరే అందుకున్నాడు. కొన్ని సీన్లు అందంగా రాసి.. చక్కటి కాన్వర్జేషన్లతో నడిపించిన అతను.. కథా కథనాల పరంగా సగటు లవ్ స్టోరీలను దాటి ఆశ్చర్యపరచలేకపోయాడు. ముఖ్యంగా లవ్ స్టోరీలో కాన్ఫ్లిక్ట్.. ఆ తర్వాతి పరిణామాలను రొటీన్ గా రాసుకుని.. కథనాన్ని మరీ స్లోగా నడిపించడం ద్వారా నిరాశకు గురిచేశాడు ఆదిత్య.




## అర్ధరాత్రి ఓటీటీలోకి వచ్చిన సినిమాలు..




ఈ వీకెండ్ ఇంట్లోనే ప్రశాంతంగా కూర్చుని ఫుల్లుగా ఎంజాయ్ చేయడానికి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు అదిరిపోయే సినిమాలతో, వెబ్ సిరీస్‌లతో సిద్ధమైపోయాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జీ5, హాట్‌స్టార్‌లలో పదుల సంఖ్యలో కొత్త కంటెంట్ విడుదలవుతోంది. అయితే ఇన్నింటిలో వేటిని చూడాలి? దేనికి టైమ్ కేటాయించాలి అని గందరగోళంగా ఉందా? అందుకే అర్ధరాత్రి నుంచి స్ట్రీమింగ్ అవుతున్న వాటిలో మీరు అస్సలు మిస్ అవ్వకూడని 3 ప్రత్యేకమైన సినిమాల వివరాలు చూద్దాం.. తమిళ స్టార్ హీరో సూర్య, మమితా బైజూ జంటగా నటించిన ఫ్యామిలీ డ్రామా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. థియేటర్లలో మంచి విజయం సాధించిన ఈ చిత్రం ఇవాళ అర్ధరాత్రి నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు డబ్బింగ్‌తో అందుబాటులోకి వచ్చింది. ఇక ఎమోషన్స్, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు ఇష్టపడేవారు ఈ వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా చూడాల్సిన టాప్ మూవీ ఇది. విశాల్ 'మగుడం' -- యాక్షన్ ప్రియుల కోసం విశాల్ నటించిన 'మగుడం' చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చేసింది. పూర్తి స్థాయి డ్రామా మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు వెర్షన్‌లోనూ స్ట్రీమింగ్ అవుతోంది. ఇక విశాల్ మార్క్ యాక్షన్ ఘట్టాలు, ఆకట్టుకునే కథనం ఉన్న ఈ సినిమాను మాస్ ఆడియన్స్ అస్సలు మిస్ అవ్వకూడదు. పీరియడ్ యాక్షన్ 'ది రివొల్యూషనరీస్' -- ప్రైమ్ స్పెషల్ : చారిత్రాత్మక నేపథ్యం, పవర్ ఫుల్ యాక్షన్ కోరుకునే వారికి అమెజాన్ ప్రైమ్‌లో రిలీజ్ అయిన 'ది రివొల్యూషనరీస్' వెబ్ సిరీస్ బెస్ట్ ఛాయిస్. ఇక భారీ విజువల్స్, అద్భుతమైన నిర్మాణ విలువలతో తెరకెక్కిన ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా సిరీస్ తెలుగు డబ్బింగ్‌లోనూ లభిస్తోంది. ఇక ఒకే సీటింగ్‌లో బింజ్ వాచ్ చేయడానికి ఇది పర్ఫెక్ట్ కంటెంట్. ఈ మూడింటితో పాటు జీ5 లో ఉదయభాను నిర్మాణంలో 'ప్రేమిస్తే' భరత్ నటించిన 'పంచనామా' అనే క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిరీస్ మరియు హాట్‌స్టార్‌లో 'ప్రిన్స్ ఆఫ్ మాలీవుడ్' సిరీస్ కూడా స్ట్రీమింగ్‌కు వచ్చాయి. అలాగే 'ఫౌదా సీజన్ 5', 'వీరభద్రుని రహస్యం పార్ట్ 2' వంటి థ్రిల్లర్లు కూడా ఈ వారం క్యూలో ఉన్నాయి. ఈ వీకెండ్ డిజిటల్ ప్రేక్షకులకు అసలైన విందు లభించిందనే చెప్పాలి. థ్రిల్లర్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామాలు ఇలా ప్రతి జానర్‌లోనూ డిఫరెంట్ సినిమాలు అందుబాటులో ఉన్నాయి. మరి ఇక ఆలస్యం చేయకుండా మీ ఫేవరెట్ ఓటీటీ యాప్ ఓపెన్ చేసి, మీకు నచ్చిన సినిమాను చూసి ఎంజాయ్ చేయండి..

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Modi Opens India's Space Trek To World



New Delhi: Noting that scientific data must serve the common good, with openness and integrity, Prime Minister Narendra Modi on Thursday said that India supported a safe, secure, and sustainable space domain anchored in international law. Modi lauded the Indian Space Research Organisation (Isro) while addressing the first International Space Summit and reiterated India's aim to establish a space station by 2035 and send an Indian to the Moon by 2040. The Prime Minister, in his virtual address at the International Space Summit held in Paris, said space now shaped life on Earth, from climate and crops to oceans and communities. "The promise of space is infinite. Our responsibility is collective. As orbits become crowded, technologies more powerful, and actors more numerous, our choices must be clear: cooperation over confrontation, sustainability over short-term gain, and inclusion over exclusion," he said. The PM stated India's approach was rooted in the "Vasudhaiva Kutumbakam — One Earth, One Family, One Future" spirit, and this spirit must now travel beyond the planet. "We support a safe, peaceful and sustainable space domain anchored in international law, dialogue and cooperation. Scientific data must serve the common good, with openness and integrity," he said, adding India's space journey reflected this philosophy, and the Isro, which stands at the heart of this journey, has earned global admiration for its excellence and cost-effective missions. He noted its capabilities serve farmers, weather forecasting, disaster management and navigation. "More than 430 satellites from 34 countries have travelled to space aboard Indian rockets. Isro's technologies and partnerships serve not only India but the wider world," he said.

## NCC Cadets Explore Singapore's Multiculturalism, Development During Youth Exchange



As Preferred Source A cadet delegation of the National Cadet Corps (NCC) of India experienced Singapore's multicultural society, national development and diplomatic links with their country during a week-long youth exchange programme.The team, comprising two officers and 10 cadets, visited Singapore from August 30 to September 5 under the Youth Exchange Programme (YEP) 2026, aimed at promoting international understanding, cultural exchange, friendship and leadership among young people.

The Singapore programme brought together participants from India, Singapore, Brunei and Hong Kong, giving the cadets opportunities to interact with their counterparts and learn about different cultures, lifestyles and social values, reported Friday weekly Tabla! The visit combined national education, cultural immersion, adventure and experiential learning. At the Singapore Discovery Centre, the cadets learnt about the city state's history, national identity, development and future aspirations. Visits to Raffles Place and Marina Bay offered a closer look at Singapore's transformation into a modern city-state.

The cadets also explored heritage places such as Malay-origin Kampong Glam, Bugis Street, Chinatown, Little India and the hotel and tourist belt Orchard Road, experiencing first-hand the multicultural character of Singapore and how different communities coexist within the city. The cadets learnt about the functioning of a diplomatic mission during their visit to the Indian High Commission in Singapore. These included the mission's responsibilities towards Indians overseas and the close, multifaceted relationship between India and Singapore.The interaction also gave them a first-hand understanding of how India is represented abroad. For the young cadets, the programme offered lessons extending beyond sightseeing and cultural exposure. The exchange also allowed friendships to develop among participants from the four countries, reinforcing the role young people can play in strengthening understanding across borders. The NCC delegation returned to India on September 5.

## New Delhi Residents Face Traffic Chaos as India Prepares to Host BRICS Summit




Select Deccan Chronicle Now New Delhi: Bad traffic is a fact of life in New Delhi, but it's often at its worst when foreign dignitaries come to town. As India's capital prepares to host a summit of the BRICS grouping of countries this weekend, parts of one of the world's busiest urban centers have been turned into tightly controlled security zones. Even as many Delhi residents are proud to play host to a gathering of world leaders, the traffic chaos is testing their patience and prompting widespread complaints about how the city plans for major events. BRICS is a grouping of 11 major emerging markets and developing countries, named after an acronym for Brazil, Russia, India, China and South Africa.

Thousands of police and paramilitary personnel were deployed Friday, with barricades, checkpoints and traffic curbs in place across major roads and key areas a day before the summit begins Saturday. City authorities also declared it a public holiday in an effort to reduce traffic and limit movement across the city. Government offices, schools and many private businesses were closed, reducing traffic and giving security agencies greater control over movement. Some schools shut their doors on Thursday. Similar measures were imposed in 2023, when New Delhi hosted the G20 summit.

The restrictions are disrupting daily life in a capital already notorious for chronic congestion. Millions of vehicles compete for space on its roads each day, and even short trips can stretch into lengthy commutes. Officials said the restrictions were necessary to ensure the smooth running of the major multilateral gathering. They urged residents to work from home where possible, plan journeys in advance and follow official traffic advisories.

But millions of Delhi residents still needed to go to work. Office workers, delivery drivers and daily wage earners reported difficulties reaching work as roads were closed, routes diverted and traffic restrictions changed. Taxi fares rose in some areas as drivers faced longer routes and congestion, while residents complained of confusion over changing restrictions. Some took to social media to post images of barricaded roads and ask for advice about getting around.Neeraj Kumar, an autorickshaw driver, said the restrictions were hitting poorer residents hardest. "If a one-kilometer journey turns into an eight-kilometer detour, what are we supposed to do?" he asked. Kumar, who has been driving for 35 years, said authorities should ensure that security measures for foreign delegates do not come at the expense of residents. "The government should make proper arrangements for foreign delegates so that neither the public nor the guests should face any trouble," he said. Mohammed Eliyas, a young delivery driver, said the restrictions would prevent many workers from earning for several days. "Even if we reach work, we will get stuck in traffic. We won't be able to work," he said. Russian President Vladimir Putin, Chinese President Xi Jinping and Iranian President Masoud Pezeshkian are among the leaders expected to attend the summit Saturday and Sunday. BRICS has expanded from its original membership to include 11 countries that together represent about half the world's population and a significant share of global energy, resources and economic output. The group has sought a larger role in a global order long dominated by the United States and its Western allies and has gained support in parts of the Global South, where countries have criticized Western-led financial institutions.

## Houthis Seize Key Yemeni Red Sea Port, Sources Say; Energy Flows at Risk

Cairo: Iran-aligned Houthi militants seized control of Yemen's port city of Mocha on Thursday, military sources said, posing a ?further threat to global energy supplies hours after President Donald Trump said he expected the war to end after mid-term elections. Four Yemeni government military sources said the Houthis had gained ?further leverage over the Bab el-Mandeb Strait, the southern outlet of the Red Sea and one of the world's most important shipping routes, and were launching attacks on the strategic islands of Hanish.

The Houthis entered the current war alongside Iran with an attack on Israel on March 28, but largely stayed quiet before declaring a naval blockade against Saudi Arabia in July and stepping up attacks on the south of the kingdom in September. Saudi Arabia, the world's largest oil exporter, has relied on the Red Sea shipping route since ?the Iran conflict effectively closed the Strait of Hormuz, through which a fifth of global oil used to flow.

Riyadh and Tehran, despite a China-brokered thawing of relations, have long been regional rivals and ?deeply distrust one another. Tensions in the region were high on Thursday, with Saudi civil defence authorities issuing emergency alerts in the southwestern city of Khamis Mushait for the ?fourth time in 24 hours, as the Houthis attacked. Pakistan has delivered a Saudi warning to Iran to rein in its Yemeni Houthi allies in an effort to prevent the crisis from spiralling, Saudi, Pakistani and Iranian sources said.

A ?senior Iranian official confirmed that Pakistan conveyed the message to Tehran on Tuesday and its response was that "Iran does not control the Houthis". The escalating conflict in Yemen between Saudi Arabia's Yemeni allies in the internationally backed government and ?the Houthis, comes as Iran and the United States staged their biggest declared wave of tit-for-tat attacks on shipping in the Gulf region since the war began in February.

The U.S. President threatened again to attack a site associated with the Islamic Republic's nuclear programme. Brent crude prices hovered above $100 a barrel as supply routes through both the Strait of Hormuz and the Red Sea remained heavily disrupted. AXIS OF RESISTANCE Seen as part of a regional alliance known as the "Axis of Resistance" backed by Iran, the Houthis have also ?rallied behind the Palestinians in the Gaza war, lobbing drones and missiles at Israel and attacking commercial shipping in the Red Sea. Yemeni government forces and their allies are relocating south along the Red Sea coast to Dhubab, ?which sits directly on the strait, across from the island of Perim, government military sources said. Control of Dhubab and the island is key to gaining hold of the strait, they said. Bab el-Mandeb, or the Gate of Tears, named for its ?perilous navigation conditions, ?lies between Yemen on the Arabian Peninsula and Djibouti and Eritrea on the African coast, making it a major prize for the Houthis, who control Yemen's most populous areas and much of the



north. It is one of the world's most important routes for crude oil and fuel from the Gulf bound for the Mediterranean via the Suez Canal, or the Suez-Mediterranean pipeline on Egypt's Red Sea coast, as well as commodities bound for Asia, including Russian oil. Trump Names Deadline To End War The war and subsequent increase in fuel prices have helped drive Trump's popularity to record lows. The president said Tehran was trying to influence the November U.S. mid-term elections, which will determine whether ?his Republican Party retains control of Congress. "I think war ?is going to end immediately after the election ?because they can't hold out any longer. They're desperate to try and affect the election," Trump told reporters on Wednesday. Trump has previously set deadlines for the war to end. The Wall Street Journal reported later that top White House advisers, including Vice President JD Vance and Secretary of State Marco Rubio, have privately warned Trump that the ?conflict could extend through the remainder of his presidency, which ends in January 2029. Reuters could not immediately verify the report. Iran said it had attacked 10 ?ships near the Strait of Hormuz ?on Wednesday after the U.S. sank five Iranian oil tankers, the latest in a series of tit-for-tat strikes that have signalled scant chance of an imminent end to hostilities. Trump said in a speech at the mid-term Republican convention on Wednesday the U.S. may hit Iran's Pickaxe Mountain, a heavily fortified site that hosts two deeply buried tunnel complexes near Iran's damaged Natanz uranium enrichment facility. The U.S. and Israel launched military strikes on Iran in February partly due to concerns over ?Tehran's nuclear programme. Iran ?says its nuclear activities are for peaceful purposes. In recent weeks Washington had cited increasing success guiding tankers through the Strait of Hormuz, ?which carried about a fifth of global oil supplies before the war. But a resumption of fighting this month appears to have set back any such gradual reopening. Just seven vessels transited the strait on Wednesday, half the 10-day average, preliminary ship-tracking data showed on Thursday.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపు సందర్భంగా పోలీస్ అధికారులకు కొన్నికీలక సూచనలు చేసిన చంద్రబాబు





వీఐపీలు, వీవీఐపీల పర్యటనల సందర్భంగా ఎక్కువ హడావుడి చేయవద్దంటూ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం.

-ప్రజా ప్రతినిధులు, అధికారులు సింపుల్ గా ఉంటేనే ప్రజలు మెచ్చుతారన్న ముఖ్యమంత్రి.

-క్షేత్రస్థాయి ఉద్యోగి తప్పు చేసినా... ప్రభావం ప్రభుత్వంపై పడుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఎం దిశా నిర్దేశం

-ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి నేతలు వస్తే వారి సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్న ముఖ్యమంత్రి

-చంద్రబాబు, ముఖ్యమంత్రి

-శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటూనే ప్రజా హితంగా పోలీసులు మెలగాలి

-సమాజంలో ఉండే సమస్యలకు అనుగుణంగా పోలీసు విభాగం స్పందించాలి

-ముఖ్యమంత్రి వస్తున్నారని 15 నిముషాల ముందే ట్రాఫిక్ నిలుపుదల చేయవద్దు.

-మా కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని మరోసారి విజ్ఞప్తి.

-నా కాన్వాయ్ ను కూడా గణనీయంగా తగ్గించాను.

-కాన్వాయ్ తగ్గిన తర్వాత ప్రశాంతంగా ఉంది.

-పోలీసు కానిస్టేబుల్ తప్పు చేసినా సీఎంను, ప్రభుత్వాన్నే దూషిస్తారు.

-ప్రజాప్రతినిధుల్ని గౌరవిస్తూనే న్యాయసమ్మతంగా వ్యవహరించాలి.

-పొలిటికల్ గవర్నెన్సు విధానంలోనే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది.

-కూటమి పార్టీల నేతలందరూ సమానమే.

-ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమికి పార్టీలకు చెందిన నేతలెవరు వచ్చినా గౌరవించి... ఆ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.

-ప్రజల్ని భాగస్వాములను చేస్తే చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతాయి.

-భోగాపురం విమానాశ్రయం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్టులు ప్రారంభించినపుడు ప్రజల స్పందన అనూహ్యం.

-డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం. దీనిపై 350 పిటిషన్లను వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు.

-ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కరించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం.

-కూటమి ప్రభుత్వం ఎక్కడా తప్పు చేయదు. భయపడి వెనక్కు వెళ్లదు.

-కొందరు చేసిన ఆరోపణలకు తగిన సమాధానం ఇచ్చాం.

-గత ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షల వ్యవహారంలో దారుణాలకు పాల్పడింది.

-హైకోర్టు కూడా సిట్ వేసి విచారణ చేయాలని ఆదేశించింది.

-రాజకీయ ముసుగు వేసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం.

-వారు వదిలి వెళ్లిన 1.53 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ తొలగించడానికి 2 ఏళ్లు పట్టింది.

-వారు సృష్టించిన భూవివాదాలను ప్రక్షాళన చేయడానికి మూడేళ్లు పడుతోంది.

-ఉద్యోగులకు, పోలీసులకు డీఏ, సరెండర్ లీవ్ లు కూడా ఇస్తున్నాం.

-ఎక్కడా పొరపాట్లు లేకుండా ప్రతీ నిర్ణయంలో వేగం ఉండాలి. ప్రతీ నిర్ణయంలో మానవీయ కోణం ఉండాలి.

-ఆదాయం లేకపోతే సంక్షేమం ఇవ్వలేం. డీప్ టెక్నాలజీతో కూడిన న్యూ గవరట?న్నెన్సులో లీడర్షిప్ కీలకం.

-జీఎస్టీలో 18 శాతం మేర వృద్ధి నమోదైంది. జీఎస్డీపీ అంచనాలు కూడా దేశ సగటుతో పోలిస్తే అధికంగా ఉంది.

-2027 నాటికి రాష్ట్రంలో భూసమస్యలను అన్నీ పరిష్కరిస్తాం. అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తాం.

-క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తాం.

-5.32 లక్షల ఇళ్లను 2027 నాటికి పూర్తి చేసి పేదలకు అందిస్తాం.

-2029 నాటికి ఇళ్లస్థలాలు, ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

-2028 నాటికి ప్రతీ ఇంటికీ కుళాయితో మంచినీరు సరఫరా చేస్తాం.

-రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.

-9 లక్షల సోలార్ రూఫ్ టాప్ కింద ఇళ్లపై ఏర్పాటు చేస్తాం.

-ప్రభుత్వ కార్యాలయాలపై కూడా సౌర విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తాం.

-అలాగే జలవనరుల శాఖకు చెందిన ఖాళీ స్థలాల్లో 1000 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం.

-త్వరలోనే రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ ను ప్రారంభిస్తాం.

-రాష్ట్రంలో అనుమతులిచ్చిన పరిశ్రమలకు త్వరితగతిన భూ కేటాయింపులు చేయాలి.

-పరిశ్రమలు, సేవలు వ్యవసాయ రంగంలో వృద్ధితో జీఎస్డీపీ పెరుగుతుంది.

-రాష్ట్రంలోనూ ఏఐ నిపుణుల్ని తయారు చేసేలా కార్యాచరణ చేపడుతున్నాం

-6వ తరగతి నుంచే వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కింద శిక్షణ ఇస్తాం

-డేటా లేక్ ద్వారా ప్రతీ ప్రభుత్వ శాఖనూ సమన్వయం చేస్తాం.

-ఏఐ స్టాక్ లను ప్రతీ విభాగానికి అందుబాటులోకి తీసుకువస్తాం.

-లీగల్ ఏఐ స్టాక్ కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుంది.

-కన్విక్షన్ రేటును 70-80 శాతానికి తీసుకురాగలిగితే తప్పు చేయాలంటే భయపడే పరిస్థితి వస్తుంది.

-జీరో క్రైమ్ విధానంతో పని చేయాలి.

-డిజిటల్ అరెస్ట్ పేరిట కొందరు దుండగులు ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు.

-నిముషాల్లో బాధితులు డబ్బులు కోల్పోతున్నారు.

-మన గ్రేహౌండ్స్ దేశంలోనే బెస్ట్ పోలీసు ఫోర్సుగా ఉంది. తప్పు చేసిన వాళ్లను ఎప్పుడూ ఉపేక్షించేది లేదన్నారు.రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపు సందర్భంగా పోలీస్ అధికారులకు కొన్నికీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

# త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



కొచ్చి (జిఎస్ బి వార్త) : సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రం, నాలాంబలం యాత్రలో విఖ్యాతిగాంచిన క్షేత్రాల్లో ఒకటిగా పేరు పొందిన కేరళం రాష్ట్రంలోని త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆలయంలో విశిష్ట సేవల్లో ఒకటిగా పేరున్న దీపారాధన సేవలో పాల్గొన్నారు. ఒక్క రోజు దీపారాధన సేవకు విరాళం అందించి, స్వయంగా దీపాలు వెలిగించి సేవలో పాల్గొన్నారు. ఆలయం ప్రధాన ద్వారం ఎదురుగా, శ్రీకృష్ణ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రధాన దీపాల్లో జ్యోతి ప్రజ్వలన గావించారు. దీపారాధనతోపాటు ఆలయ సంప్రదాయాలను అనుసరించి మీనుట్టు, వేది వజిపాడు సేవల్లోనూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. శంఖుచక్రాలతోపాటు ధనుస్సు, హారం ధరించిన శ్రీ రామస్వామి వారి అద్భుత రూపాన్ని దర్శించి, సంధ్యాకాల అర్చనలు నిర్వహించారు. శ్రీరామ స్వామి వారితో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణునికి, అయ్యప్ప స్వామికి పట్టు వస్త్రాల సమర్పించారు. అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకి కుడివైపు ఉన్న దక్షిణా మూర్తికి, నైరుతి దిక్కున ఉన్న వినాయకుడికి, అనంతపద్మనాభ స్వామి వారి శయన రూపానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేల్ శాంతి(ప్రధాన అర్చకులు) శ్రీ రామన్ తిరుమేని పూజ అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. అంతకు ముందు శ్రీరామ స్వామి క్షేత్రానికి విచ్చసిన పవన్ కళ్యాణ్ కి కొచ్చిన దేవస్థానం బోర్డు ఛైర్మన్, శ్రీరామ స్వామి ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ అడ్మినిస్ట్రేటర్, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తీర్వా నదిలో చేపలకి ఆహారం.. వేది వజిపాడు సేవకు విరాళం శ్రీరామ స్వామి వారి దర్శనానికి ముందు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి అదే ప్రాంగణంలో ఉత్తర దిక్కున ఉన్న శ్రీకృష్ణుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు దర్శించుకున్నారు. అనంతరం మీనుట్టు (చేపలకు ఆహారం అందించడం) సేవలో పాల్గొన్నారు. తీర్వా నదికి ఆలయం అనుకుని ఉండడంతో, ఆ నదిలో చేపలకి ఆహారం అందించడం ఆచారంగా వస్తోంది. ఇక్కడ చేపలకు ఆహారం అందించి మత్స్యావతార రూపుడైన విష్ణుమూర్తికి స్వయంగా ఆహారం అందించినట్టు భక్తులు భావిస్తారు. స్వామి దర్శనానంతరం వేడి వజిపాడుగా పిలిచే బాణాసంచ పేల్చే సేవలో పాల్గొన్నారు. త్రిప్రయార్ ఆలయం తెరిచి ఉన్నంత సమయం బాణాసంచా పేల్చడం ఇక్కడ ఆచారం. సీతాదేవి ఆచూకి లభించిన విషయాన్ని తన పొలికేక ద్వారా శ్రీ ఆంజనేయ స్వామి వారు శ్రీరాముడికి చేరవేయగా, రామస్వామి బాణాసంచ పేలుడుతో బదులిచ్చినట్టు పురాణాలు చెబుతున్నాయి. దాన్నే త్రిప్రయార్ శ్రీరామస్వామి ఆలయంలో నేటికీ పాటిస్తున్నారు. వేది వజిపాడుగా పిలిచే ఈ సేవలో పాల్గొన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు, 1,001 టపాసులు పేల్చేందుకు అయిన మొత్తాన్ని విరాళంగా సమర్పించారు. చివరిగా శ్రీ శాస్తగా భక్తులు కొలుచుకునే అయ్యప్పస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

త్రిప్రయార్ లోని శ్రీరామ స్వామి విగ్రహం ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిచే పూజలందుకున్నట్టు పురాణాలు చెబుతున్నాయి. ద్వారకానగరం సముద్ర గర్భంలో కలసిపోయిన అనంతరం రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలు కేరళం తీరానికి కొట్టుకువచ్చినట్టు చరిత్ర చెబుతోంది. కేరళంలో ఆలయానికి సమీపంలో ఆయుర్వేద వైద్యం చేయించుకుంటున్న పవన్ కళ్యాణ్ శుక్రవారం స్వామి సేవలో పాల్గొన్నారు.

# కాతేరులో పుష్కర ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

**వివి పీ ల వసతి, పార్కింగ్, తాత్కాలిక ఘాట్లు, రాకపోకల మార్గాలపై ప్రత్యేక దృష్టి**

**పుష్కరాలు ముగిసిన తర్వాత కూడా ఉపయోగపడేలా మౌలిక సదుపాయాలు ఉండాలి - కమిషనర్ రాహుల్ మీనా**



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని కాతేరు ప్రాంతంలో భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్‌తో కలిసి కాతేరు గోదావరి తీర ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పుష్కర ఏర్పాట్లకు అనువైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఖాల కోసం తాత్కాలిక వసతి, పార్కింగ్ సదుపాయాలు, VIP ఘాట్, తాత్కాలిక ఘాట్లు, భక్తుల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. భక్తులు, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ముందుగానే గుర్తించి అవసరమైన విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న కచ్చా రహదారిని అభివృద్ధి చేసి, ఘాట్లు, పార్కింగ్ ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా రహదారి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కాతేరు గోదావరి తీరంలో ఎఖా ఘాట్‌తో పాటు మరో తాత్కాలిక ఘాట్ నిర్మాణానికి అవసరమైన అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థలాలను పరిశీలించి ల్యాండ్ మార్కింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల కోసం తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి కార్యక్రమం ముగిసిన తర్వాత వాటిని తొలగించడం కాకుండా, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. ఘాట్ల నిర్మాణం, రంగులు వేయడం వంటి పనులతో మాత్రమే పరిమితం కాకుండా నది స్వచ్ఛత, భక్తుల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పుష్కర డిప్యూటీ కలెక్టర్ మహేష్, సీఐ (ట్రాఫిక్) నబీతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పంచాయతీ, ఆర్ఎంసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామం సమీపంలో పులి



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లాలో సంచరిస్తోన్న పులి గత రాత్రి పోలవరం జిల్లాలోకి ప్రవేశించిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు . ప్రస్తుతం రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామం సమీపంలో పులి ఉన్నట్లు గుర్తించబడిశీది. అటవీ శాఖ సిబ్బంది పులి కదలికలను నిశితంగా పరిశీలిస్తూ...ఆ ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# జూద శిబిరంపై పోలీసుల దాడి

**ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం**

ప్రత్తిపాడు (జిఎస్ బి వార్త) : జూదాలు,అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ ఆధ్వర్యంలో,ప్రత్తిపాడు సీఐ బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో గురువారం జూద శిబిరంపై దాడి చేశారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామ శివారులో పెద్ద మొత్తంలో నగదు పణంగా పెట్టి 'సరులు--పిక్కలు' జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సాయంత్రం 5 గంటల సమయంలో పోలీసులు దాడి చేశారు.ఈ సందర్భంగా జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.39,500 నగదు,జూదానికి వినియోగించే 16 గులకరాళ్లను (పిక్కలు) స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల రాకను గమనించి పలువురు అక్కడి నుంచి పరారయ్యారు.వారి 11 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జూద శిబిరాన్ని నిర్వహిస్తున్న కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన రామకృష్ణ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కాకినాడ జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కాకినాడ జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ విధానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థల పరిసరాలు మరియు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ భద్రతా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు ఇతర ప్రజలు సురక్షితంగా ప్రయాణించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై నిఘా ఉంచడంతో పాటు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణ సహాయం అందించే విధంగా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం మరియు అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడం ప్రధాన లక్ష్యాలుగా కాకినాడ జిల్లా పోలీసులు పనిచేస్తున్నారు. ప్రధాన ప్రాంతాల్లో పోలీసుల నిరంతర పర్యవేక్షణ వల్ల ప్రజలకు భద్రతపై నమ్మకం పెరగడమే కాకుండా, నేరాలకు పాల్పడే వ్యక్తులపై కూడా నియంత్రణ సాధించడానికి అవకాశం ఏర్పడుతోంది. ఏదైనా అత్యవసర పరిస్థితి, అనుమానాస్పద ఘటన లేదా ప్రజా భద్రతకు సంబంధించిన సమస్య ఎదురైనప్పుడు ప్రజలు సమీపంలోని పోలీసు అధికారులను సంప్రదించాలని కాకినాడ జిల్లా పోలీసులు కోరుతున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ కోసం కాకినాడ జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన మరియు సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

# కరప లో ఘనంగా ఎమ్మెల్యే నానాజీ జన్మదిన వేడుకలు



కరప, సెప్టెంబరు 11 (జిఎస్ బి వార్త): కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ జన్మదిన వేడుకలు కరప చిరంజీవి కల్యాణమండపం లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కరప జనసేన నాయకులు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ పండు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానాజీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేస్తున్న ఎమ్మెల్యే సేవలు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కరప మండల, కాకినాడ రూరల్ మండలం లో చేపట్టే భారీ ప్రాజెక్టు లుకు నిధులు సమీకరణ తో ఎమ్మెల్యే నానాజీ చొరవ పై వివరించారు. బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు అందించడంతో ప్రజల మన్ననలు పొందారని, ఈ సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 'సైక్లోన్ ఫైటర్' పురస్కారం అందుకున్నారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో రూ.4.63 కోట్లతో బీచ్ పార్కును అభివృద్ధి చేశారని, మూడేళ్లలో సుమారు రూ.1,000 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గాన్ని ప్రగతిబాటలో నడిపిస్తున్న జననాయకుడిగా నానాజీని అభివర్ణించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరప ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, కూటమి నాయకులు మండల జనసేన అధ్యక్షులు బండారు మురళి,నాయకులు భోగిరెడ్డి కొండబాబు, మద్దూరి స్వామి, తుమ్మలపల్లి మాచర్లరావు, తుమ్మలపల్లి గోవిందరాజు, జిల్లెల్ల ప్రసాద్, గుబ్బల ప్రసాద్ రావు, పేపకాయల సత్తిబాబు, మెండు గోవిందు, మీసాల రాంబాబు, గంటా నానిబాబు, వీరంరెడ్డి ముత్యాలరావు, పేకేటి దుర్గాప్రసాద్, వెంకటలక్ష్మి, శర్మ భవాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 3,736 మద్యం దుకాణాలే.. ఏడాది పాటు కొనసాగింపు

**మద్యం విక్రయాలపై ఇక డిజిటల్ నిఘా.. ప్రతి దుకాణంలో నాలుగు సీసీ కెమెరాలు**

**లైసెన్సుల రెన్యువల్‌కు 38 శాతం రిటైల్ ఎక్సైజ్ పన్ను.. కొత్త పాలసీ జారీ**

అమరావతి , సెప్టెంబర్ 11: రాష్ట్రంలో 2026-27 సంవత్సరానికి కొత్త ఎక్సైజ్ షాప్స్ పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 3,736 మద్యం దుకాణాల సంఖ్యను యథాతథంగా కొనసాగిస్తూ 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు ఏడాది పాటు కొత్త పాలసీ అమలు చేయనుంది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి తదుపరి కూడా పొడిగించే అవకాశం ఉంది. మొత్తం 3,736 దుకాణాల్లో 3,396 ఓపెన్ కేటగిరీలో ఉండగా, 340 దుకాణాలను గీత కులాలకు కేటాయించారు. ఎక్సైజ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2019-24 మధ్య అమలు చేసిన ఎక్సైజ్ విధానాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న 2024-26 షాప్స్ పాలసీ అనుభవం, వివిధ వర్గాల నుంచి వచ్చిన అభిప్రాయాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ ఆదాయ అంశాలను పరిశీలించిన అనంతరం 2026-27 పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత లైసెన్సుదారులకు తమ దుకాణాల లైసెన్సులను మరో ఏడాది పాటు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించారు. ఇందుకోసం వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నులో 38 శాతానికి సమానమైన రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్నును చెల్లించాలి. దీనితో పాటు వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్ను, వర్తించే పర్మిట్ రూమ్ రిటైల్ ఎక్సైజ్ పన్నును కూడా చెల్లించాల్సి ఉంటుంది. 2026-27లో వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నును 2025-26లో ఉన్న రేట్ల ప్రకారమే కొనసాగించారు. రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్నును మొదటి విడత వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నుతో కలిపి ఒకేసారి చెల్లించాలి. 50 వేల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణాలకు రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్ను రూ.23 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.27.2 లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.35.5 లక్షలుగా నిర్ణయించారు. గీత కులాలకు కేటాయించిన దుకాణాలకు ఇదే కేటగిరీల్లో వరుసగా రూ.11.5 లక్షలు, రూ.13.6 లక్షలు, రూ.17.8 లక్షలుగా నిర్ణయించారు. వర్తించే దుకాణాలకు పర్మిట్ రూమ్ లైసెన్స్ తప్పనిసరి. ఇందుకు ప్రత్యేకంగా నిర్ణయించిన పర్మిట్ రూమ్ రిటైల్ ఎక్సైజ్ పన్నును చెల్లించాలి. వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్నును ప్రభుత్వం నిర్దేశించిన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉంది. వాయిదాల్లో చెల్లించే లైసెన్సుదారులు మూడు నెలల వార్షిక రిటైల్ ఎక్సైజ్ పన్ను వాయిదాకు సమానమైన మొత్తానికి బ్యాంకు గ్యారంటీ సమర్పించాల్సి ఉంటుంది. ప్రస్తుత లైసెన్సుదారులు రెన్యువల్ కోసం రూ.35 వేల ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఎవరైనా లైసెన్స్ రెన్యువల్ చేసుకోకపోతే ఆ దుకాణాన్ని కొత్తగా డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా కేటాయిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు రూ.1,000 నాన్-రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలి. కనీసం నాలుగు అర్హత కలిగిన దరఖాస్తులు వచ్చిన తర్వాతే డ్రా నిర్వహిస్తారు. కొత్తగా డ్రా ద్వారా కేటాయించిన దుకాణాలకు రెన్యువల్ రిటైల్ ఎక్సైజ్ పన్ను వర్తించదు. అమ్ముడుపోని లేదా కేటాయించబడని దుకాణాలను అవసరాన్ని బట్టి తిరిగి నోటిఫై చేయడం, ప్రాంతాల వారీగా హేతుబద్ధీకరించడం లేదా స్థానాలను మార్చడం వంటి చర్యలు చేపట్టేందుకు కూడా పాలసీలో అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎక్సైజ్ కమిషనర్ నిర్ణయిస్తారు. మద్యం సరఫరా వ్యవస్థపై డిజిటల్ నిఘాను ప్రభుత్వం మరింత బలోపేతం చేసింది. ఉత్పత్తి కేంద్రం నుంచి రిటైల్ దుకాణం వరకు మద్యం కదలికను పర్యవేక్షించే ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అమలు చేయనున్నారు.

# కొత్త గా ఎన్టీఆర్ భరోసా పింఛన్ దరఖాస్తులకు విశేష స్పందన

**ఐదు రోజుల్లో 33,369 దరఖాస్తులు ఆన్‌లైన్ -- కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : జిల్లాలో కొత్త ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 7 నుంచి 11వ తేదీ వరకు ఐదు రోజుల్లో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి మొత్తం 33,369 పింఛన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదైనట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 28,738 దరఖాస్తులు నమోదయ్యాయి. అత్యధికంగా రాజమహేంద్రవరం రూరల్‌లో 2,449, రాజానగరంలో 1,587, కోరుకొండలో 1,288, దేవరపల్లిలో 1,272, పెరవలిలో 1,268, ఉండ్రాజవరంలో 1,217, సీతానగరంలో 1,147, మండపేటలో 1,129, నల్లజర్లలో 1,109, కొవ్వూరులో 1,078 దరఖాస్తులు నమోదయ్యాయి. మిగిలిన రంగంపేట, రాయవరం, తాళ్లపూడి, కపిలేశ్వరపురం, గోపాలపురం, కడియం, అనపర్తి, చాగల్లు, గోకవరం, బిక్కవోలు, నిడదవోలు తదితర మండలాల్లోనూ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు నమోదయ్యాయి. పట్టణ ప్రాంతాల్లో 4,631 దరఖాస్తులు నమోదయ్యాయి. రాజమహేంద్రవరం నగర పరిధిలో 2,990, మండపేటలో 582, కొవ్వూరులో 565, నిడదవోలులో 494 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, డేటా నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించి అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

